
ఆంధ్రసచిత్రవారపత్రిక




నవతా ఆర్ట్స్
అమెరికా అమ్మాయి
ఎన్.కృష్ణంరాజు
సింగీతం శ్రీనివాసరావు


త్రిమూర్తి ప్రొడక్షన్స్...
నటశేఖర
కృష్ణ నటించిన
భలే దొంగలు
కలర్
దర్శకత్వం: కె.ఎస్.ఆర్.దాస్
నిర్మాతలు: సాంబశివరావు-బాబ్జీ
DIMPLE

ఉత్తరాలు

అట్ట మీదబొమ్మ

ఈ వారం ఆంధ్రపత్రిక "ముఖచిత్రం 'దీప సుందరి' ముఖచిత్రం చూడ ముచ్చటగా వున్నది. దీపావళి సందర్భముగా "దీపంతో సుందరిని అద్భుతముగా వేసి, ముఖచిత్రాలను అందముగా వేయుటయే కాక 'తెలివిగా కూడ వేస్తా'రని ఋజువు చేశారు.

అదే సంచికలోని 12 వ పేజీలో వేసిన పండరినాథ్ "కార్టూన్" మరో పత్రిక ప్రత్యేక సంచికలో ప్రచురింపబడినది.

ఎం. బుచ్చిబాబు (పెనుగొండ)

* * *

29.10.1976 ఈ వారం ముఖచిత్రం దీపసుందరిగా ఆకర్షణగానే కన్పిస్తుంది.

ఈ వారం "దీపావళి" పోటీలు రూ. 600 లు బహుమతి పొందిన కథలలో "గొడుగు" చదువుటకు చాలా ఇంపుగా వుంది. అన్ని వారపత్రికల ముఖ చిత్రాలలో ఈ వారం "దీపసుందరి" ముఖ చిత్రం మాత్రం "హైలైట్"

ఆర్. నెహ్రూజీరావు (కాకినాడ)

కథలు

దీపావళి సంచికలో 600 రూ. బహుమతి పొందిన కథలు మీరు వ్రాసినట్లుగానే మహారుగా ఉన్నాయి. దీపావళి కార్టూన్లు చాలా తక్కువ వేశారు. కథలకు వేసే బొమ్మలు కూడా ఆకర్షణీయంగా లేవు. ఆంధ్ర ప్రభుత్వం బాలలఅకాడమీ నడుపుతోందని వ్రాశారు గాని, మీరు బాలల కోసం ప్రత్యేక శీర్షిక ఏదీ నడుపుట లేదు.

బంగారు బదరీబాబు (భీమవరం.)

హైదరాబాదు నోట్ బుక్

22.10.76 వ తేదీ ఆంధ్రపత్రికలోని హైదరాబాదు నోట్ బుక్ లో పండిత నరేంద్రజీ వ్యాసంలో కొన్ని తప్పులున్నవి.

వారి జన్మ తేదీ (1907 ఏప్రిల్ 10) వారు సన్యాసం స్వీకరించిన తేదీ 14.3.76 గా గుర్తించగలరు.


ఏ. పార్వతి, (హైదరాబాదు)

అమెరికా కొత్త అధ్యక్షుడు



అధికారంలో వున్న అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ఆయిన 'జెరాల్డ్ ఫోర్డ్'ని హోరా హోరీ పోరాడి ఓడించిన 52 సంవత్సరాల డెమొక్రాట్ జిమ్మీ కార్టర్.

లోకం పోకడ — ఊమెన్



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :

దేశోద్ధారక కాశీనాధుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు :

[1938–1972]

శుక్రవారం : 26–11–'76

నలనామ సం. మార్గశిర శు. పంచమి

సంపుటము 70 : సంచిక : 13

సంపాదకుడు

శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 41–60

" ఆరుమాసాల చందా రు. 20–80

విడి ప్రతి వెల 75 పైసలు

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధీనగరం, విజయవాడ–520003.

విషయానుక్రమణిక

చిన్న సీరియల్

వ్యక్తిత్వం లేని వ్యక్తి

ఆకెళ్ల పద్మావతి



(గత సంచిక తరువాయి)

"ఏమండీ తల్లీ బిడ్డలను వేరు చేయటం పొరపాటు కదూ" అన్నాడు మూర్తి.

"పొరపాటేమిటి దాని స్థానం ఇక్కడే కాని అక్కడ కాదు. అది రానంది కాబట్టి మా పిల్లాడ్ని మేం తెచ్చుకున్నాం" అంది కామాక్షమ్మ.

"రమేష్, చూస్తూ ఊరుకున్నావా? నేను నీకిచ్చిన లెక్చరంతా బూడిదలో పోసిన పన్నీరయిందన్నమాట. ఇంత వయసు వచ్చి నీ తల్లితండ్రులను నీవు వదలలేవు కాని మూడేళ్లయినా నిండని పసివాడ్ని ఇందిర వదలగల్గదనుకున్నావ్ కదూ!"

"అదేమిటి మూర్తీ పిల్లాడ్ని వదలలేక తనూ వచ్చేస్తుందనుకున్నాను. వారంరోజులు చూసి నేనే వెళ్లి తీసుకొస్తాను. ఇల్లు కూడ రెడీగానే వుంది వేరే ఉంటాము" అన్నాడు.

"హూ. ఎప్పుడో తీసుకువస్తావు. ఇప్పుడే టి బి బాగా ముదిరిపోయిందని డాక్టరు చెప్పేరట సరే! నీ యిష్టం వచ్చినట్లు చెయ్యి. నీకీ ఊహ మొదట్లో వుండి ఆమె మాటమీద వేరే వుంటే ఇంతవరకు రాక పోను. నిన్ను చూడాలనీ తపన పడుతున్నట్లు రవి చెప్పాడు నీకుకూడా ఆమెమీద ప్రేమాభిమానాలు తగ్గలేదు. అవి పూర్తిగా చావక ముందే జాగ్రత్తపడండి. ఒకరిమీద ఒకళ్లకి విరక్తి కలిగిందంటే ఈ జీవితం నిస్సారమైనదే అయిపోతుంది.

ఈ సంఘానికి పెద్దవాళ్లు చీడ పురుగులు తమ పిల్లల సుఖాలే తాము చూడలేరు. నా కొడుకు బాధ్యతంతా తను స్వీకరిస్తుంది ఇక నా ప్రమేయం ఉండదు అన్న అక్కసుకొద్దీ లేనిపోని గొడవలు పెడతారు. కష్టపడి కని ఇన్నాళ్లూ బాగా పెంచి పెద్దచేసిన నాకన్న నిన్నకాక మొన్న పరిచయం అయిన ఆమెను ఆరాధిస్తాడు అనే ఉక్రోషంతో కోడలిని సాధిస్తారు లోకంమీద ఇటువంటి మనుష్యులే ఎక్కువ. ఎక్కడో వుంటారు కోడలంటే పరాయమ్మగన్న పిల్ల నోరు తెరచి అడగలేదు. కష్టం సుఖం చెప్పుకోలేదు. కన్నవాళ్ళని, తోడబుట్టిన వాళ్ళని వదిలి మన అండ చూసుకునివచ్చింది. ఆమెను మన పిల్లలకన్న ఎక్కువగా చూసుకోవాలి అనుకునేవారు అరుదుగా ఉంటారు.

ఇంత చదివేను ఇటువంటి ఉద్యోగం చేస్తున్నాను అనే గర్వం ఇందిరలో ఏనాడూ కనపడలేదు తల్లి మాటలకు ఎదిరించి చెప్పలేకపోయావేకాని ఇంతవరకు నీవామెను పరుష వాక్యం పలుకలేదు. నీవాళ్లకు తలవంచి ఆమెను సుఖపెట్టలేక పోయావు. వెళ్లి [illegible] పెట్టి ఆవిడ జబ్బు నయం చేసుకో. నే వెడతాను వీలయినప్పుడు ఒకసారి వెళ్లి ఇందిరను చూసి వస్తాను" అంటూ వెళ్లిపోయాడు.

> **జరిగిన కథ :** లాయరు శ్రీనివాసరావుగారి కూతురు ఇందిరకు రమేష్‌తో పెళ్లవుతుంది. కోడలు ఇందిర ఉద్యోగం చేయటం ఇష్టం వుండదు కామాక్షమ్మకి. ఇందిరకు కొడుకు పుడతాడు. అత్తగారి సూటీపోటీ మాటలు, భర్త నిర్లిప్తతతో మనస్సు విరిగిపోయిన ఇందిర సంసారాన్ని వదులుకుని తల్లిదండ్రుల దగ్గరకు వెళ్లిపోతుంది. వేరింటి కాపురం పెడితేనే వస్తానన్న ఇందిరమాట వినడు రమేష్. క్షయ వ్యాధిగ్రస్తురాలయిన తను ఇక బ్రతకనని తెలుసుకున్న ఇందిర కొడుకుని రమేష్ దగ్గరకి పంపేస్తుంది.

* *

ఇందిర మంచం మీద పడుకుని ఆలోచిస్తూ మానసికంగా బాబు బెంగ క్రుంగదీస్తోంది. రమేష్‌ని చూడాలన్న తపన తీరనే లేదు మనిషి బాగా చిక్కిపోయింది. ఆరోగ్యం చాలావరకు పాడైపోయింది. నా కా శుభ ఘడియ ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తోంది మృత్యువు కొరకు వీధిలో ఏదో గొడవ వినిపించడంతో తన ఆలోచన కంతరాయం కలిగింది.

'ఒరేయ్ దిక్కుమాలినవాడా! ఇదంతా నీకేనేటా' అంటోందామె. ఆ పిల్లాడు చాలీచాలని అన్నంతో కడుపు నింపుకోలేక తల్లి ముంతలోది తినేస్తున్నాడు. పాపం! ప్రొద్దుటి నుండి పన్నెండింటి వరకు అడుక్కుంది. వాడి పొట్టకు సరిపడేదైనా లభించలేదామెకు. ఇంట్లో వాళ్లే మాడవలసిన అవసరం వస్తోంది. ఈరోజుల్లో ముష్టి కూడ ఎవరు వేస్తారు సామాన్యుల్లో. ఆ దొరికిందే వాడికింత పెట్టి తను కొంచెం తింటోంది. మూడేళ్ల ఆ పిల్లాడు తల్లిని తిననివ్వక తను లాగేసుకుంటున్నాడు. ఎన్నాళ్లని తను మానేసి వాడికి పెడుతుంది? బలవంతాన చావలేదు. పోనీ ఏ పనైనా చేద్దామంటే దిక్కుమొక్కు లేని ముష్టిదానికి పనెవరిస్తారు? రోడ్డమ్మట తన మానవలాంటి బడుద్దాయిలు తిరుగుతున్నంతసేపూ తన లాంటి అనాధలెంత మందైనా ఉద్భవిస్తారీ లోకంలో. కన్నీళ్లతో, ఆకలి కడుపుతో కొడుకును ఒళ్లో కూర్చో పెట్టుకుని చేతితో ముంత పట్టుకుని కూర్చుని ఉందామె.

కిటికీలోంచి ఆ దృశ్యం చూసిన ఇందిర మనస్సు చెదిరిపోయింది. "అమ్మా వీధిలో ముష్టిదానికి కొంచెం అన్నం పెట్టవూ దాన్ని మళ్లీ ఈ వీధిలోకి రావద్దను" అని చెప్పింది తల్లిని పిలిచి. అన్నపూర్ణమ్మగారు ఒక నిట్టూర్పు విడిచింది. ఇందిర కా రాత్రి నిద్ర దూరమయింది. ఈ రోగం వచ్చినప్పటినుండి అసలు నిద్రే రావటంలేదు. బాబు గురించి ఆలోచనతోనే రోజులు గడిపేస్తోంది. ఎంత బాగున్నాడీ బాబు. కాని కడుపులో ఆహారంలేదు. ఒంటిమీద బట్టలేదు.

దాని చేతిలో వాడు అడవిలో గంధపు చెట్టులా గున్నాడు అనుకుంది.

*   *   *

వీధిలో స్కూటరు దిగిన మూర్తిని చూసి "అక్కా మూర్తిగారు వచ్చేరు" అన్నాడు రవి. లోపలికువచ్చిన మూర్తికి ఇందిరను చూడగానే ఆశ్చర్యము, బాధ, దుఃఖము అన్నీ ఒక్కసారి వచ్చేయి. ఇంతగా విషమించిందనుకోలేదు.

"ఇందిరా! ఇంతగా మంచం దిగటంలేదని నాకు తెలియదు. ఏ శానిటోరియంలోనైనా జేరలేకపోయారా? ఇటువంటప్పుడైనా ఒక్కసారి నాకు కబురు చేయకూడదా?" అంటూ వాపోయాడు.

"ముందు మీరలా కూర్చోండి. ఎందుకంత కంగారుపడిపోతారు. బాబుని చూశారా? ఆడుకుంటున్నాడా? రమేష్ కులాసాగా ఉన్నారా?"

"ఆఁ వాళు బాగానే వున్నారు. ముందు మీ మాట చెప్పండి. పరిస్థితింత విషమించినా కబురు చేయలేదు. నేనసలు మీ దృష్టిలో లేనా? నా స్వంత సోదరివలె మిమ్మల్ని భావిస్తున్నానే ఇంకా మీకు పరాయివాడిలాగే కన్పిస్తున్నానా?" అన్నాడు బాధను దిగమింగుతూ.

"అనవసరంగా ఆవేశ పడకండి మూర్తిగారు. ఇదిక్షయవ్యాధి. నాకుకొన్ని సెంటిమెంట్సున్నాయి. మాపెద్దమ్మగారు అంటే అమ్మఅక్క ఈజబ్బుతోనే మరణించింది. నాకు ఆపోలికేవచ్చిందేమో! ఇంక నేను బ్రతకను. అందుకే బాబును వాళ్ళదగ్గానే పంపిచేశాను." అంటూ ఇంకాఏదో చెప్పాబోతున్నంతలో విపరీతంగా దగ్గు తెరవచ్చేసింది.

మూర్తి కోసం కాఫీ కలుతున్న అన్నపూర్ణమ్మగారు దగ్గు విని గబగబ ఇందిర దగరకు వచ్చింది.

"కాస్సేపు పడుకోనివ్వండి. ఆ ఉద్రుతం తగ్గే వరకుపలుకరించకండి" అన్నాడు మూర్తి.

"పద్మా లక్కడ కాఫీ ఉంది ఇలాతీసుకు రామ్మా" అని కూతురికి పురమాయించి మూర్తితో చెప్పడమారంభించింది.

"బాబూ ఇదేవరవ నాకుతగ్గదు నేను బ్రతకను అంటుంది. మా అక్కంటే దాని ఖర్మకి నోట మట్టికొట్టుకుని పోయింది. అది చచ్చిపోయిందని ఇది చచ్చిపోతుందా? ఇలా వుంటే ఏ మందు పనిచేస్తుంది. అయినా అప్పుడు మందులు అవీ ఇంతగాలేవు. ఇప్పుడు టి. బి. అంటే తలనొప్పి వచ్చినట్లుగా తగ్గిపోతోంది. పైగా అస్తమానూ బాబు గురించి ఏడవటం. మొన్న వీధిలోకి ముష్టిదెవరో వస్తే దాని చేతిలోని పిల్లాడ్ని చూసి ఏడుపు. ఇంక నేనుండబట్టలేక కష్టమో సుఖమో అక్కడే ఉండలేకపోయావా? పోనీ ఇక్కడైనా ఉన్న దానవు ధైర్యంగా ఉండాలి కాని అలాఏడుస్తూ కూర్చుంటే ఎప్పటికి తగ్గుతుంది. నీ పిల్లాడేం పరాయిచోట ఉన్నాడా? నాయనమ్మ దగ్గర వున్నాడు. నువ్విలాగే ఉంటే ఎప్పటికి కోలుకుంటావు? నీ గురించి మేం మెంత ఆదుర్దా పడుతున్నామో తెలుసా అని గట్టిగా కేకలేసాను."

మూర్తికి కాఫీ యిచ్చి ఇందిరకు బత్తాయి రసం కూడ తెచ్చింది పద్మ. 'అక్కా లేవగలవా? ఒకసారి లేచి ఇది తాగేసి పడుకో' అని లేవదీసింది. అది త్రాగించి గ్లాసు పట్టుకెళ్ళి పోయింది. ఇందిర మంచం మీద కూర్చునుంది.

'జాగత్త నెమ్మదిగా మాట్లాడు అలసట పడకు' హెచ్చరించి వెళ్ళింది అన్నపూర్ణమ్మగారు వంటింట్లోకి.

'ఇప్పుడు చెప్పండి మూర్తిగారూ మీరే వచ్చారా లేక రమేష్ పంపారా' అనడిగింది.

'లేదు నేనే వచ్చాను.'

'నాకు తెలుసు రమేష్‌కి నేను అఖర్లేదు. ఒకచోట ఉన్నప్పుడే మాలో ఆత్మీయత లేదు. ఇంకిప్పుడుంటుందా? ఉంటే ఒక్కసారైనా రారూ!' దిగులుగా ఉందాస్వరం.

'ఇందిరా అలా అనకండి. మీ గురించి రమేష్ చాలా బాధపడుతున్నాడు. బాబుకోసమైనా మీరు వస్తారేమోనని బాబుని పంపమన్నాడు. వారం రోజుల్లో తనే వస్తానన్నాడు. ఆఫీసులో పనొకటి ఎక్కువగా ఉంటోందిట. తీరిక లేదన్నాడు. మీ ఆరోగ్యం గురించి డాక్టర్ని రోజూ అడుగుతున్నాడు. వేరే ఇల్లు కూడ చూసాడు.' అన్నాడు తడుముకుని చెపుతున్నట్టుగా.

'మూర్తిగారూ! చేతులు కాలేక ఆకులు పట్టుకోవడమంటే ఇదే. రమేష్‌ని వేరే ఉండమని ఒప్పించింది మీరేనేమో! నిజం చెప్పండి. నన్ను కూడ తీసికెళ్ళి మమ్మల్ని కలపాలనుకుంటున్నారు కదూ! కాని ఇప్పుడు చూడండి నే నక్కడకు వచ్చి ఏం చేయగలను? వెయ్యి రూపాయలు తెచ్చి ఇస్తున్నప్పుడే నన్ను మనిషిగా చూడలేదు. ఇప్పుడు రోగిష్టి దానికి చాకిరీ కూడ చేస్తారా? పోయేముందయినా నా అన్న ఆత్మీయులుంటారని ఇక్కడుండడానికి నిశ్చయించుకున్నాను.' అంది.

"రమేష్ మంచివాడండి. అతని గురించి అపోహ పడకండి. గట్టిగా మాట్లాడేధైర్యం లేదు. ఆ అసమర్థతే అతనికి శాపమయింది"

"అందరి మంచిచెడ్డలు నాకు తెలుసు మూర్తిగారూ. మీ రిన్నాళ్ళూ వాళ్ళు చెప్పినదే విన్నారు కాని నా ద్వారా ఏమీ వినలేదు. చెపుతాను ఇప్పుడు వినండి. మీరెలాగైతే నన్నొక సోదరిగా భావిస్తున్నానని అలాగే నాకు కూడ మిమ్మల్ని చూడగానే అదొకరకమైన ఆత్మీయత పుట్టుకొచ్చింది. నా తరువాత చెల్లి, తమ్ముడు ఉన్నారేకాని నాపైన ఎవరూ లేరు. ఒక అన్నయ్య మీలాగే ఉండు నన్పించింది. అందుకే మీతో చనువుగ మాట్లాడేదాన్ని. దానికి వాళ్ళు అపార్థాలు తీసేరు. నిజానికి రమేష్ నన్ను ఏనాడూ ఏమీ అనలేదు. మా అత్తయ్యగారి మాటలతో చిత్రవధ అనుభవించేను. లోకంమీద



ప్రతి అత్తా, కోడళ్ళ తగువేనని సరిపెట్టు కోవచ్చు. అంత వయసు వచ్చింది మా మామ గారు మాత్రం ఏం తక్కువ చేశారు? పెళ్ళం వెనక్కాలే తైతక్కలాడుతారా? హాల్లో కూర్చుని వచ్చేపోయే ఆడవాళ్ళను కామెంట్

వ్యక్తిత్వంలేని వ్యక్తి

చేస్తారా? వయస్సుకి తగ్గ హోదా, గౌరవం ఉండొద్దూ! కోడల్ని వాళ్ళతో తిరుగు తున్నావు వీళ్ళతో తిరుగుతున్నావు అంటారా?

మామగారుగా అనవసిన మాటసా ఇది. భార్యతో మాట్లాడడానికి కూడ ఆయన కొడుక్కి పర్మిషనివ్వాలా? మేమిద్దం ఎక్కడి కైనా వెళ్ళడానికి కూడ స్వాతంత్ర్యంలేదూ? ఎక్కడికి, ఎందుకు, ఎప్పుడు వస్తారు, ఎంత

ఖర్చు? ఈ ఆరాలన్నీ ఆయన కెందుకు? ఇద్దరం సంపాదించుకుంటున్నాం. చేసే ప్రతిదీ జమాఖర్చు వ్రాసి ఆయనకు చూపించాలా ?

అమ్మాయి రెండొందలియ్యి, మూడొందలియి అంటూ నా దగ్గర ఎనిమిది వేలు తీసుకున్నారు. రెండేళ్ళ నుండి నేనిక్కడే ఉన్నా వాళ్లకి నా అవసరంలేదు కాని నా డబ్బు అవసరమయిందా? ఇదిగో చూడండి ఈ కాగితాలు ఆయనెప్పుడెప్పుడు తీసుకున్నారో? వ్రాసాను'' అని చూపించింది.

''అపర శ్రీరామ చంద్రుడు బయల్దేరేరు. తల్లి తండ్రుల మాట కెదురు చెప్పలేరు. తను మాత్రం చేసిన ఘనకార్యమేమిటి? విన్నిసార్లు నా దగ్గర డబ్బు తీసుకోలేదు. ఇందూ నా జీతం నాన్న తీసేసుకున్నారు ఒక్క ఏభై రూపాయలు లివ్వు అనేవారు. మా ఇద్దరి దగ్గర డబ్బు తీసుకుని ఆ మునలాయన మాకు చేసిన నిర్వాకం ఏమిటి? నేనెక్కడ మావాళ్ళకిస్తానో అని ముందే తీసుకునేవారు. ఆడపిల్ల దగ్గర డబ్బు తీసుకునే కాపీనులు కారు మావాళ్ళు.

ఎన్నో సంబంధాలు చూశారు నాన్న. కాని నేను మనసుపడి ఈయన్ను చేసుకున్నాను. వాళ్ళేనాడు నన్ను సుఖపెట్టేరు. అత్తిల్లు ఆదరణ, భర్త అనురాగం నే నేనాడూ నోచుకోలేదు. వివాహిత కుండే ప్రేమైక జీవితం నేనేనాడు అనుభవించేను? మీరే చూశారుగా నన్నెంత ఆదరంగా చూసేవారో! మాట్లాడరేం ?.''

మళ్ళీ తనే మొదలుపెట్టింది. ''భర్తగా ఒక్కనాడైనా ఆప్యాయంగా మాట్లాడేరా? ఇంట్లో ఏం జరిగినా పట్టించు కున్నారా? ఆయనవల్ల ఒక్క ఓదార్పు వాక్యం లభిస్తే ఎంతటి అవమాన్నానైనా భరించేదాన్ని. ఆయనకు ఏ విషయంలో నేను కావాలి? అన్నం వాళ్ళమ్మగారు పెడతారు ఉన్న అవసరాలు పని వాళ్లు చూస్తారు. ఇద్దరం తొమ్మిదిన్నరకు ఇల్లు వదలి పెడతాం. అప్పటిదాకా హడావుడే సరిపోతుంది. మళ్ళీ తను ఐదు గంటలకు వచ్చేస్తారు. నాకు మాత్రం ఏడున్నరవుతుంది. మా యిద్దరికీ మనసువిప్పి మాట్లాడుకోవటానికి టైమెక్కడుంది? ఆ సమయంలోనే ఏదైనా మాట్లాడబోతే ఏదో పని వున్నట్లుగా వాళ్లమ్మగారు పిలుస్తారు. ఆవిడకు మాత్రం బుద్ధుండక్కర్లేదు,


తనూ నాలాగే జీతం తెచ్చుకుంటున్నారు. ఈఆరేళ్లలోను ఒక్కచీరైనాకొన్నారా? ఒక్కసారిగా పది చీరలు కొనుక్కునే డబ్బుంది నా దగ్గర, కానీ ఆయన కొన్న సంతృప్తి ఉంటుందా? పురిటికి మా అమ్మ, చెల్లీవచ్చి పది రోజులున్నారు. ఈసడించిపారేశారు. మాటలతో ఆవిడ, మౌనంతో ఈయన. ఆయన తల్లితండ్రులు ఆయనకు ముఖ్యమైనప్పుడు నా తల్లితండ్రులు నాకు ముఖ్యం కాదా? వాళ్లెన్ని అన్నా నేనక్కడ పడి ఉండాలి కాని వీళ్లెంత బతిమాలుతున్నా ఆయన మాత్రం ఇక్కడరెండురోజులుకూడ ఉండరు. పెళ్ళయినప్పటి నుండి ప్రతీ పండగకు పిలిచేరు నాన్న. కాని వాళ్లకు ఇక్కడకు వస్తే చిన్నతనం. మా వాళ్ళు లోటేం చేశారు? రవి చిన్న కొడుకు, ఆయనే పెద్ద కొడుకు అన్నట్లు చూసుకొంటున్నారు.

ఉద్యోగం మానేయ్ అంటూనే ఉన్నారు. నా డబ్బు వాడుకుంటూనే ఉన్నారు. ఇంక నేనెక్కడకు వచ్చి ఏం చెయ్యాలి? నా బతుకు నేడో రేపో అన్నట్లుంది. కాని ఒక్క కోరిక మాత్రం తీర్చండి. రమేష్ ఎలాగా రారు. చివరగా ఒక్కసారి కబురు చేస్తాను బాబును మాత్రం చూపించమనండి. ఇంతకన్నా నాకే కోరిక లేదు. చాలాసేపు వాగేను'' అంటూ ప్రక్కనే ఉన్న కిటికీలోని కూజాలో నీళ్ళు ముంచుకుని త్రాగబోయింది. పొలమారి దగ్గు వచ్చేసింది. ఆమె అలా బాధ పడుతుంటే మూర్తి చూడలేక పోయి తలవంచుక్కూర్చున్నాడు.

''అబ్బా! ఇంకా నివ్వెందు పిలుస్తావు భగవంతుడా'' అని గుండెలు రాసుకుంది.

''అలా నిరాశపడకండి ఇందిరా. ఇంతకన్న ముదిరిన వాళ్లకే తగ్గిపోతోంది. మీకేం పర్వాలేదు. రమేష్ వచ్చినప్పుడు మాత్రం మీరు వచ్చెయ్యండి. బాబును చూసుకొనైనా కొంత ధైర్యంగా ఉండగలుగుతారు'' అన్నాడు. తనలా ధైర్యం చెప్పాడే కాని మూర్తికి అధైర్యంగానే ఉంది; ఇంత సీరియస్‌గా ఉన్నందుకు. తనేమాలోచించుకుని వచ్చాడు. ఎలాగో రమేష్‌ని ఒప్పించేడు వేరే ఉండటానికి. ఇక్కడకువచ్చి, వీళ్లను కూడ ఒప్పించి అక్కడకు తీసుకెళ్ళి మంచి ట్రీట్‌మెంట్ చేయించాలి అనుకున్నాడు వీళ్ళు ఒప్పుకోకపోతే మీరు పెద్దవారు నేను చెప్పతగ్గవాణ్ణి కాదు. ఆవిడ తొందరపడ్డా మీరైనా ఆలోచించాలి. మీ కింకా పెళ్లి కింకా పిల్లలున్నారు. ఈమె ఇక్కడుంటే ఈ ఇంట్లో పిల్లను చేసుకోవటానికి, ఇవ్వటానికి కూడ వెనుకాడుతుంది మన సమాజం. ఇలా చెప్పాలని మనసులో వల్లించుకుని మరీ వచ్చాడు. నిజంగా ఈవిడ పరిస్థితి రోజులమీదే ఉంది. ఒకసారి ఆమె కోరిక ప్రకారం బాబును తీసుకువచ్చి చూపించ మనాలి.

''ఏమిటండీ ఆలోచిస్తున్నారు నా గురించేనా! ఇంకా నన్నక్కడకు రమ్మంటారా?'' అనడిగింది. ''ఇంత జరిగినా కాని రమేష్ మీద కోపం తెచ్చుకోలేకపోతున్నాను. చూడాలన్న కోరిక తీరుటలేదు. ఈ అభాగ్యురాలి ఆవేదన భగవంతుడికి కూడ అర్థం కావటంలేదేమో!''



నిష్ఫ్రహగా విలపించింది.

మూర్తికి నవ్వాలో ఏడవాలో తెలియటం లేదు. వెనకటికి ఒక కధ ఉంది. ఒక కోడలు చచ్చిపోవాలనుకుని బయల్దేరింది. అంతలోనే వెనుకకువచ్చి అత్తా నీకొడుకువేళ దాటి ఉండలేడు. వేంద రాళే అన్నంపెడుతూ ఉండు అని చెప్పిందట. అలాగా, నీ ఇంట్లో నేమండను. నీకిష్టమైతే వేరే ఉండలేకపోతే మానెయ్. అక్కడికైతే నే రాను. అని తెగ్గతెంపులు చేసుకుంది. మళ్లీ ఇప్పుడు రమేష్‌ని చూడాలి అతని ఆరోగ్యం ఎలాఉంది. మనిషి బాగా ఉన్నారా? అనీ ఆరాలన్నీ ఎందుకు?

ఆమెకు రమ్మనా?వద్దనా?ఏమని చెపుతాడు? అవిడ ఎక్కడున్నాఒకటే ఇంక బ్రతకదు. ఇలాసంశయిస్తుండగానే శ్రీనివాసరావు గారు కూడ కోర్టు నుండి వచ్చారు. ఆయనతో కూడ కాస్సేపు మాట్లాడి అందరి దగ్గర శలవుతీసుకున్నాడు.

* * *

'రమేష్!నిన్న ఇందిరను చూసివచ్చేను.'

వ్యక్తిత్వంలేని వ్యక్తి

'ఎలా ఉంది?'ఆత్రుతగా ఉందా స్వరం.

'ఏం బాగుండలేదు. మనిషి బాగాచిక్కిపోయింది.తెల్లగా పాలిపోయిఉంది నీవొకసారి బాబుని తీసికెళ్ళు బాబుని నిన్ను చూడాలని తహతహలాడిపోతుంది.'

'అలాగే, రేపు బెజవాడ కొంచెం పనిమీద వెళ్లాలి.ఎల్లుండి సాయంత్రం వస్తాను. రాగానే తీసికెడతాను.' ఇలా జరిగింది ఆ స్నేహితుల సంభాషణ. మూర్తి చాలాగంభీరంగా ఉన్నాడు. ఇందిర బాధచూడలేక,స్నేహితుని ఏమి అనలేక రమేష్ సిగ్గు పడుతున్నట్లుగా ఉన్నాడు. ఇన్నాళ్లూ తెలివి తక్కువగా ప్రవర్తించినందుకు.

బెజవాడలో వెళ్ళిన పనివెంటనే అవలేదు సమయానికి అక్కడ కలుసుకోవలసిన వ్యక్తి లేడు. అతను వచ్చేవరకు ఆగవలసి వచ్చింది. దాని వల్ల ఇంటికివచ్చే సరికి ఒక రోజు ఆలస్యమయింది. స్నానం చేస్తుంటే, తల్లి గొంతుక గట్టిగా విన్పించింది. ఏమిటింత గట్టిగా మాట్లాడుతోంది. ఎవరైనావచ్చారా అనుకుంటూ ఇవతలికి వచ్చేసరికి కామాక్షమ్మ రవిని దుమ్మెత్తి పోస్తోంది.

"ఏమిటమ్మా అది" అన్నాడు.

"పెళ్లక్క కొడుకుకోసం కబురంపింది."

"అదికాదు బావగారూ! అక్కకి సీరియస్‌గా ఉంది. డాక్టరుగారు వచ్చేరు. కొన్ని నిముషాలలో ఉంది ప్రాణం అంటున్నారు. అమ్మా నాన్నా అంతా ఏడుస్తున్నారు. చివరిసారిగా ఒక్కసారి బాబుని తీసుకురమ్మను బావగార్ని. పోనీ ఆయన కిష్టం లేకపోతే బతిమాలి నీవే తీసుకురా. మళ్లీ దిగబెడుదువుగాని అంది" అంటూ రవి అందుకున్నాడు.

"ఏమిటమ్మా నీ మూర్ఖత్వం. అక్కడ మనిషి చావుబతుకుల్లో ఉంటే" అని తల్లిని మొదటిసారిగా కసురుకున్నాడు. నిద్రపోతున్న బాబుని బుజంమీద వేసుకుని "పదు రవీ" అంటూ బయల్దేరేడు.

ఇంట్లో అడుగు పెడుతుంటే డాక్టరు


ఆల్విన్
ప్రతి ఇంటా ఓ ఫ్రిజ్!
పధకం
వాయిదాల పద్ధతి
ఇప్పుడు రూ. 375/-* చెల్లించి, ఆల్విన్ ఫ్రిజ్ మీ ఇంటికి తీసుకువెళ్ళండి.
జంట సదుపాయం
ఆల్విన్ ఫ్రిజ్ కొనుక్కునేందుకు ప్రముఖ బ్యాంక్‌లు అప్పులు ఇస్తాయి కూడా.
మీరు చేయవలసిందల్లా, మా 8 రకరకాల మోడల్స్ నుండి మీ కుటుంబానికి సరిపడే ఓ ఫ్రిజ్‌ని ఎన్నిక చేసుకోవడమే. దాని ఖరీదులో ముందు 15% చెల్లించండి మిగిలిన సొమ్ము నెలల వారీగా సమాన వాయిదాలలో—18కి పైగా, 24కి పైగా లేక 30కి పైగా వాయిదాలలో చెల్లిస్తే చాలు.
ఉచిత కానుక
ప్రత్యేకమైన పండుగ కానుక
ఉచితంగా ప్రెషర్ కుక్కర్—ఈ సీజన్‌లో ఆల్విన్ డీలర్ మీకోసం అందించే ప్రత్యేకమైన కానుక. ఆల్విన్ స్నో, ప్రిన్స్, క్వీన్, కింగ్ ఫ్రిజ్‌లలో దేనిని కొన్నా సరే
ప్రెస్టీజ్ ప్రెషర్ కుక్కర్
మరింక, వివరాలకు మీకు దగ్గరలోగల ఆల్విన్ డీలర్‌ను సంప్రదించండి.
ఈ సదుపాయం కొద్ది కాలానికే పరిమితం.
* మిని ధరలో 15%. స్థానిక పన్నులు, ఆప్షనల్ వారంటీ అదనం.
ఆల్విన్ -భారతదేశంలో అత్యధికంగా అమ్మబడుతున్న రెఫ్రిజిరేటర్
ది హైదరాబాద్ ఆల్విన్
ALLWYN
మెటల్ వర్క్స్ లిమిటెడ్
సనత్ నగర్, హైదరాబాద్-500 018.
KIRON/HAL/761 TL

వారఫలం

మహేష్

26-11-1976 శుక్రవారం మొదలు
2-12-1976 గురువారం వరకు

మేషం :— ప్రయాణాలు ఫలిస్తాయి. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో ఆదాయం పెరుగు తుంది. సాహసిక వ్యవహారాలు లాభి స్తాయి. వారం ఆఖరులో లాభం రావలసిన వ్యవ హారాల్లోనే నష్టం రావచ్చును. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. బంధు మిత్రులను కల్సు కొంటారు.

వృషభం: — నూతన వ్యవహారాలు లాభి స్తాయి. మిత్రులకు సహాయం చేస్తారు. ప్రయో జనం గల పరిచయాలు యేర్పడతాయి. ఉద్యో గంలో గౌరవం బాగుంటుంది. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు— వినోదకాల క్షేపాల్లో పాల్గొంటారు. దైవకార్యాలు నెరవేర తాయి.

మిధునం: — మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. ఆందోళన కలుగు తుంది. వారంమధ్యలో ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞా నిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్థిరాస్థి వ్యవ హారాలు బాగుంటాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. సంతోషకరమైన వార్తలను విం టారు.

కర్కాటకం :— రావలసిన డబ్బు అందు తుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. వారం మధ్యలో చికా కులు యేర్పడతాయి. మీ తాలూకు మను ష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. వారం ఆఖ రులో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉం టాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అనవసరమైన వ్యయం జరుగు తుంది.

సింహం :— అనవసరమైన సందేహాలు కలుగు తాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగు తుంది వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సు కొంటారు. వారం ఆఖరులో ఆందోళన కలుగు తుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగ లదు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. సాటివారితో వాదప్రతివాదాలు తగవు.

కన్య :— వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహ కరంగా ఉంటాయి. మిత్రుల సహాయం లభి స్తుంది. ఇతరుల నిమిత్తం శ్రమకు గురికాగ లరు. ప్రయాణాలు ఫలిస్తాయి. ప్రయోజనంగల సంభాషణలను జరుప గలరు. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. నూతన విషయా లను తెల్సుకొంటారు.

తుల :— ఆర్థిక వ్యవహారాల్లో మొగమా టాలు తగవు. సాటివారిలో గౌరవం లభిస్తుంది. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో ఆదాయం బాగుంటుంది. వారం ఆఖరులో మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేర తాయి.

వృశ్చికం :— వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. మీ కార్య క్రమాలు హడావుడిగా ఉంటాయి. నూతన వ్యవ హారాలు లాభించగలవు. స్త్రీలకు - అనుకూల మైన వార్తలను వింటారు. విలాస వస్తువులు కొంటారు.

ధనుస్సు :— మీ ఆలోచనలు ఫలిస్తాయి నూతన వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో సాటివారిపోటీ తగ్గుతుంది. సాహసిక వ్యవహా రాలు లాభిస్తాయి. వారం ఆఖరులో అన్ని వ్యవ హారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మకరం :— ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ప్రయాణాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. రావలసిన డబ్బు అందుతుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవ హారాలు బాగుంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధు మిత్రులను కల్సుకొంటారు.

కుంభం :— మీరు శ్రమ పడినా ఫలితం దక్కదు. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగ లదు. వారం మధ్యలో మీ ప్రయత్నాలు ఫలి స్తాయి. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. నూతన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

మీనం :— మీ కార్యక్రమాలు నిరాటం కంగా నెరవేరతాయి. రావలసిన డబ్బు అందు తుంది. వారం మధ్యలో ప్రయాస కలుగుతుంది. మీ తాలూకు వస్తువులు పోవచ్చును. వారం ఆఖరులో అనుకూల పరిస్థితి యేర్పడ గలదు. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగు తుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొం టారు.

రాలిన ముత్యాలు

.......శ్రీ సోమసుందర్.......

ఆశయాలు ఆకాశం వంటివి
అనవరతం భూతలం కుంటిది...

వ్యక్తిత్వంలేని వ్యక్తి

గారు కనిపించేరు. ఇల్లంతా నిశ్శబ్దంగాఉంది. రమేష్‌కి ఆ వాతావరణంలో ఏదో అపశ్రుతి పలుకుతోంది. అడుగు పడటంలేదు, అలాగే లోపలికు వెళ్ళాడు. ఇందిర మంచం చుట్టూ తల్లి, తండ్రి, పద్మ అంతా ఆమెకేసే చూస్తున్నారు. ఎలా ఉందండి? బాబిడిగో ఇందిరా అంటూ బాబుని క్రిందకు దింపేడు. అప్పటికే తెలివి తప్పిపోయింది. మళ్ళీ ఒకసారి దగ్గబోయి రక్తం కక్కుకుని కలువ కాడలా వాలిపోయింది. డాక్టరుగారు మౌనంగా వీధి లోనికెళ్ళిపోయారు. అంతా ఘొల్లు మన్నారు. పిచ్చివాడిలా ఆమెమీదపడి రోదించ సాగేడు. "నన్ను క్షమించలేవా ఇందూ! నే వసమర్థుడ్ని ఏమీ చేతకాని వాణ్ని. నిన్ను నేనే పోగొట్టుకున్నాను. పసివాడికి తల్లిని కరువు చేసాను. ఒక్కసారి నాకేసి చూడిందూ, అమ్మ నోటిని మూయించడానికి నా నోరు తెరవలేకపోయాను. చేతులారా నీ జీవితాన్ని నా యింటికి బలి చేసేను. పెద్దవాళ్ళన్న గౌరవంతో వాళ్ళ కెదురు చెప్పలేక పోయానే కాని నిన్ను భార్యగా ఏ మాత్రం సుఖపెడు తున్నానో ఆలోచించలేకపోయాను. ఒక్కసారి లే ఇందూ! నన్ను క్షమించానను. ఇలా అడగ డానికి కూడ అర్హతలేని అన్యాయం చేశాను నీకు. ఇంకా కోపం పోలేదా మాట్లాడవేం" అంటూ ఆ మృత దేహాన్ని గుంజేస్తున్న రమేష్‌ని మూర్తి వచ్చి లేవతీసాడు.

ఇంకెక్కడి ఇందిర. ఆరోగ్యాన్ని పొంద లేక ఆత్మశాంతిని పొంది, ఇన్నాళ్ళూ తన జీవితంలోకి వెలుగు ఎప్పుడు వస్తుందాని ఎదురుచూసి నిరాశపడి అంధకారంలోకి జారి పోయింది. భయంకరంగా ఊహించుకుని ఈ రోగానికే ఆహుతైపోయింది. అతి గారాబంగా చూసుకునే తల్లి తండ్రులను, ప్రపంచ జ్ఞానం తెలియని తనయుణ్ని, నడవడిలో లోపమేమిటో తెలుసుకుని పశ్చాత్తాప పడు తున్న భర్తను, తోడబుట్టిన వాళ్ళను అంద రిని వదలి దూర తీరాలకు చేరుకుంది. ఎవరికీ కనిపించని అనంత లోకాలకు వెళ్ళిపోయింది.

(అయిపోయింది)

3 నెలలప్పుడు పాపకు యిచ్చే ఘన ఆహారం మిగతా జీవితపు స్వరూపాన్ని నిర్ణయిస్తుంది;

కేవలం పాలుయిస్తే చాలదని డాక్టర్ల అభిప్రాయం



డాక్టర్లు సిఫార్సు చేస్తారు

ఫారెక్స్®

<u>సంతులిత</u> ఘన ఆహారం

త్వరగా సంపూర్ణమైన పెరుగుదలకోసం



పాపకు 3 నెలలు వచ్చాయంటే, పెరిగే సమయం మొదలైందన్న మాట.

పాప శరీరమూ దానితో బాటే మెదడూ పెరగటం ప్రారంభిస్తాయి. అప్పుడు పాలు మాత్రమే యిస్తే చాలదు, అసలు తల్లి పాల నుంచి మార్చే యీ సమయమే ఎదుగుదల సమయం. సున్నితమైన పాప జీర్ణకోశానికి యింట్లో అందరూ తినే ఆహారాన్ని తిని అరిగించుకునేలాగ చెయ్యాలి. దానికి ఫారెక్స్ యివ్వడం కన్న మించినదిలేదు.

డాక్టర్లు ఫారెక్స్ యివ్వమని సిఫార్సుచేసే కారణం—

పెరిగే పాప అవసరాలకు కావలసినది దీనిలో ప్రత్యేకంగా సంతులితం చేయబడటం.

ఫారెక్స్‌లో, ఆరోగ్యమైన రక్తమూ, శక్తినీ యిచ్చే యినుము సరియైన ప్రమాణంలో ఉంది— తల్లి పాల నుంచి మార్చేటప్పుడు యిచ్చే ఏ యితర ఆహారంలోనూ యిది యింత సరియైన పద్ధతిలో సంతులితం చేయబడలేదు.

ఫారెక్స్‌లో గల కాల్షియం, విటమిన్ డీ పాపకు పటిష్టమైన ఎముకలూ, గట్టిపళ్ళూ సమకూరుస్తాయి. సరియైన ప్రమాణంలో గల ప్రోటీన్లు, మెదడుమూ, శరీరాన్ని త్వరిత గతిలో పెరిగేలా చేస్తాయి. పాప అవసరాలకు కావలసిన శక్తి యిస్తుంది. అందుకే తల్లులు మిగతా వాటికన్న ఫారెక్స్‌నే ఎంచుకుని యిస్తున్నారంటే ఆశ్చర్యం ఏమీ లేదు.

ఫారెక్స్, తల్లి పాలనుంచి మార్చే సమయంలోని ఆదర్శ ఆహారం

వివిధ రకాల ఆహారాలతో కలిపినప్పుడు రుచిగా ఉండేది ఒక్క ఫారెక్స్ మాత్రమే. పళ్ళు, కూరగాయలు, పప్పు, మాంసం, గుడ్లు లాంటి అవసరమైన ఆహార పదార్థాలను ఫారెక్స్‌తో కలిపి పాపకు అలవాటు చేయవచ్చును. మీ పాప వీటిని రుచిగా, యింట్లో అందరితో బాటు యిష్టంగా తింటుంది.

ఫారెక్స్ పుస్తకం కోసం, రూ. 2 తగ్గింపు పథకం కోసం రాయండి...

మీ పేరు, విలాసం (ఏ భాషలో పుస్తకం కావాలో రాయండి), దానితో బాటు 25 పై. స్టాంపులు, పోస్ట్ బ్యాగ్ 19119, బొంబాయి 400 025కి రాయండి.



గ్లాక్సో

LIL.GF.53-934 TL

పాకెట్టు డైరీ

వజ్రాల కొబ్బరికాయ

శ్రీలంకనుంచి తిరుచ్చికి 18 వ తేదీన వచ్చిన విమానంలోంచి దిగిన ఓ సుందరి వ్యానిటీ బ్యాగులో మూడు కొబ్బరికాయలు వుండడం కస్టమ్స్ అధికారులు చూసి ఆశ్చర్యపోయి వాటిని కుదిపి చూశారట. రెండు కాయలు మామూలు శబ్దం చేస్తే మూడో కాయ గలగల్లాడిందట ఇదేమిటని చూస్తే ఆ కాయలో అయిదువేల విలువ చేసే వజ్రాలు వున్నాయట. కొబ్బరికాయ కన్ను వద్ద కన్నం పెట్టి యీ వజ్రాలు లోపల వేసి, పిలక అతికించేశారట. కస్టమ్స్ వారేం తక్కువ తిన్నారా! ఎలాంటిదైనా కక్కిస్తారు.

ప్రాణంతీసిన పురుగుల మందు

పొల్లాచిలో మాయిల్‌సామి అనే ఓ వ్యవసాయి తన పొలంలో వేసిన మిరప తోటకు పురుగుల నివారణ మందు జల్లి ఆనక ఆదరా బాదరా భోంచేసి, మళ్లీ పనిలో జొరబడబోయి, అంత పని చేసేలోగా చుట్టు చుట్టుకు నేలమీద పడి, విలవిల్లాడి చనిపోయాడట. కారణం ఏమయ్యుంటుందని చూస్తే పురుగుమందు జల్లాక చై కడుక్కోకుండ ఆయన భోంచేసేశాట్ట పాపం!

బస్‌లోనించి క్రిందపడి ప్రాణాలు కోల్పోయిన కాలేజి అమ్మాయి

కళ్లికోటకు చెందిన ఎర్నాకులం మహరాజా కాలేజిలో చదువుతున్న 16 ఏళ్ళ వత్సలాకుమారి అనే అమ్మాయి కాలేజి నుంచింటికి వెళ్ళడానికి సిటీ బస్సెక్కి బోయనున్నారని ! బస్సు మెట్టు మీద నిలబడి, కండక్టరు వారించినా ఏం ఫర్లేదు పొమ్మందట. ఆ బస్సు వేగంగా మలుపు తిరిగేసరికి పట్టు నిలవక, జారి కిందపడి విలవిలా తన్నుకు చూస్తుండగానే చనిపోయిందట.

రిక్షాను ఢీకొన్న బస్సు : యువతి మరణం

సేలం తిరుచ్చి మెయిన్ రోడ్డులో 21 వ తేదీ సాయంత్రం నాలుగ్గంటలకో బస్సు సర్రున ఓ జట్కాను ఢీకొని, అందులోకూర్చున్న ఓ 30 ఏళ్ళఅమ్మాయిని కిందపడేసి, ఆమె మీదించి పోయి, టక్కున ఆగిందట. పాపం ఆ అమ్మాయి గిలగిల్లాడి రక్తపుమడుగులో తన్నుకు చనిపోయిందట.

బ్రెజిల్లో బిచ్చగాళ్ళ సంఘం అధ్యక్షుడుగా భారతీయుడు

బ్రెజిల్‌లోని బిచ్చగాళ్ళంతా ఏకమై ఓ సంఘం స్థాపించుకున్నారట. ఆ బిచ్చగాళ్ళ సంఘానికి అధ్యక్షుడుగా ఓ వయాంచి వాడుపున్న బిచ్చగాణ్ణి ఎంచుకుని ఎన్నుకున్నారట. అధ్యక్షుడైన ఆ బిచ్చగాడు భారతీయుడట.

కుమార్తె కడుపునొప్పి చూడలేక తండ్రి ఆత్మహత్య

ముత్తూరు వేళంపాలానికి చెందిన నల్లస్వామి కూతురు కడుపునొప్పితో గిలగిల్లాడిపోయేదట. భార్యలేని నల్లస్వామి తన కూతుర్ని చాల గారాబంగా చూసుకునే వాడట. ఈ కడుపునొప్పి గురించాతను తిరగని వూరు, చూడని ఆసుపత్రి లేదట. అయినా ఆమె నొప్పి ఏ మాత్రం తగ్గలేదట. నాన్న ఆ బాధ నొప్పి భరించలేక, ఇంత విషమిచ్చేండి తిని చచ్చిపోతానని కూతురు ఏడుస్తూంటే వినలేక అతను ఆత్మహత్య చేసుకున్నాడట.

పేరు తెచ్చిన ప్రమాదం

ఫాన్స్‌లో ఓ పిచ్చాసుపత్రిలోంచి మేరీ బ్లాంక్‌లైసర్ అనే ఒకాయన పారిపోయాడు. ఆ ఆసుపత్రి అధికారులు అతన్ని వెర్రి పట్టు-



ఫాలాక్షుని డైరీ


కున్నామనుకున్న వ్యక్తి అతను కాదని మొత్తుకున్నా వినకుండ పేరు కలిసిందన్న ఒకే కారణంగా 1952 నుంచి 1963 వరకూ ఆసుపత్రిలో వుంచేశారట. ఆ వ్యక్తి ఆసుపత్రి నుంచి విడుదలై వచ్చాక ఆ పిచ్చాసుపత్రి అధికారుల మీద ఓ లక్ష పౌన్లకు దావా వేసి, అంతతో ఆగక ఆరోగ్యశాఖ పైన మూడో యాభై వేల పౌన్లకు దావా వేశాడట.


వృద్ధుని అఘాయిత్యం!

శంకగిరికి చెందిన 71 ఏళ్ళ వెంకటేశ్ మొదలియార్ అనే ఆయన ఓ హోటల్లో సుష్టుగా భోంచేసి, తాను భోంచేసిన మేరకు యివ్వడానికి తన వద్ద డబ్బుల్లేవని ప్రకటిస్తే ఆ హోటలు సొంతదారిణి 45 ఏళ్ళ చెల్లమ్మ "వదల్లా పుండి యాదు" అని పోట్లాడేసరికి వెంకటేశ మొదలియారు ఆమెను కిందికి తోసి, కత్తితో ఓ రెండు పోట్లు పొడిచి 'వాంగు వాంగు' అన్నాడట. చుట్టు పక్కల వాళ్ళతన్నివారిస్తే చట్టం అతనికో ఆర్నెల్ల శిక్ష వేసిందట. చెల్లమ్మ చావుతప్పి బయటపడిందట.

ఆవు దూడ ఆగడానికి మూడేళ్ళ పాప బలి

చెంగల్పట్టు సున్నం వారి వీధికి చెందిన అయ్యల్ నాయుడు యింట్లో మూడు రాళ్ళ మీద ఓ పెద్ద గంగాళం పెట్టి నింపెట్టి నీళ్ళు కాస్తున్నాట. పెరట్లోని ఆవుదూడను పాలేరు వదిలేసరికది చెంగున ఎగిరి గంతేసి, సలసల కాగుతున్న ఆ గంగాళం నీళ్ళను, నీళ్ళ గంగాళాన్నీ తిరగతన్ని, గెంతుకుంటూ పోయిందట. ఆ పొయ్యికి కొంచెం పక్కగా కూర్చుని ఆడుకుంటున్న నాయుడు గారమ్మాయి మూడేళ్ళ మీరాబాయి మీద ఆ వేడి నీళ్ళు పడి, ఆ పిల్ల కెవ్వున కేకవేసి అట్టే వుండి పోయిందట. పరుగున ఆసుపత్రికి తీసుకు వెళితే డక్టర్లా పిల్ల చని పోయినట్లు ప్రకటించారట.




బోంబే డయింగ్
దుస్తుల్లోని అందగాడు
కళ్ళముందర కొస్తాడు
తియ్యటి తలపుల్ని
రేపుతూ
బోంబే డయింగ్ మొగవాళ్ళ
దుస్తులు. అద్భుతమైన శ్రేణిలోని
పాలియెస్టర్ షర్టింగులు 50/50,
67/33, 80/20 మరియు
100% పాలియస్టర్ ప్రింట్లు,
పాలియస్టర్ డెనిమ్స్, యింకా
టెక్స్ చరైజ్డ్ సూటింగులు.
కాపిటాన్ పాలియస్టర్ షర్టింగు వాడ్రోస్ పాలియస్టర్ సూటింగు
బోంబే డయింగ్
U BDM-29-76 Tel

సీరియల్

డాక్టర్ వనిత

గంటి వెంకటరమణ

(గత సంచిక తరువాయి)

గోకుల్‌లో మార్పు లేదు. అతనికి వనితమీద ప్రేమ వున్నదీ లేనిదీ యిదమిద్ధంగా తెలియదు. కానీ అతని ఈ ప్రయాణానికీ ఇక్కడ ఉండేందుకూ నూటికి తొంభై పాళ్లు ఆమే కారణం అని అతనికి తెలుసు. అతనితో పనిచేసే వ్యక్తులు ఎందరో వస్తారు ఎందరో వెడుతూంటారు. అందరితో అతను బయటికి వెళ్లిపోతాడు. ఇంటికి వచ్చేప్పుడు ఒక్కోసారి యెంతో ఉత్సాహంగా వస్తాడు. మరోసారి పీకలదాకా త్రాగేసి వచ్చేస్తాడు. వనిత అతని ప్రవర్తన గురించి శ్రీరంగకి చెప్పాలని ఒకసారి శ్రీరంగ యింటికి వెళ్లింది. భార్యాభర్తలిద్దరూ హాయిగా త్రాగుతూ కూర్చున్నారు. వనిత తన తెలివితక్కువతనానికి సిగ్గుపడి వచ్చేసింది.

గోకుల్ యింట్లో వున్నాడు. తను వచ్చేసరికి అతను యింట్లో వుంటాడని ఆమె అనుకోలేదు. ఆమె ప్రక్కనుంచే అతని స్నేహితురాలు వెళ్లిపోవడం మాత్రం వనిత సరిపెట్టుకోలేకపోయింది.

పడక గదిలోకి వచ్చి చూస్తే అతను ఏమీ యెరుగనట్లు, అంతక్రితం ఏమీ జరగలేదన్న విధంగా చిరునవ్వు నవ్వాడు. వనితకి తాతగారు యిచ్చిన తలగడ చెదిరి క్రిందపడివుంది. పక్కమీద పరచిన తెల్లదుప్పటీ నలిగిపోయింది. వనితకి తీరని అవమానంగా వుంది గోకుల్ ప్రవర్తన. ఆమె అతనికి జవాబు చెప్పకుండా వేరే గదిలోకి వెళ్లిపోయి పిల్లవాడిని పక్కలో వేసుకుంది.

రాత్రి పదీ పదకొండు గంటల ప్రాంతంలో గోకుల్ వనిత పక్కకు చేరి ఆమెని గట్టిగా దగ్గరకు లాక్కున్నాడు. వనిత అతన్ని మెల్లగా విడిపించుకుని లేచి వెళ్లి లైటు వేసింది. అతను దెబ్బతిన్నట్టు ఆమెవైపు చూశాడు. వనిత అతని మొహంలోకి చూస్తూ 'దయచేసి మీ గదిలోకి వెళ్లి పడుకోండి.' అంది.

'ఎంత అహంకారం!' గోకుల్ భర్త స్థానంలో వున్న హక్కుని వినియోగించుకుంటున్నాడు.

వనిత మాట్లాడలేదు. అతను విసురుగా వెళ్లిపోయాడు. ఎటువంటి అవమానాన్నైనా తేలికగా తీసుకునే స్త్రీ భర్త పరాయి స్త్రీని చేరదీస్తే సహించడం అరుదు. వనిత ఆలోచనలకు మెల్లమెల్లగా రూపం ఏర్పడసాగింది. మగవాడు యెన్ని తప్పులు చేసినా క్షమించగల్గే యీ సంఘం తను దేవు గోకుల్ని విడిచిపెడితే యెన్ని మాట లంటుందీ? గోకుల్ యీపని తనకు విడాకులు యిచ్చేసివుంటే తనకేమీ బాధ కలిగేదికాదు. కానీ అతను తన యెదుటే యెంత ధైర్యం? భార్య కనుక చచ్చినట్టు పడివుంటుందనుకుంటున్నట్లున్నాడు.

వనిత పిల్లవాడివైపు చూసింది. పెళ్లైన కొత్తలో ఏ ఏడాదికాలమో గోకుల్ బావగా తన హృదయాన్ని పూర్తిగా ఆక్రమించుకున్నాడు. కానీ యిప్పుడు భార్యాభర్త...ఆ స్థానంలో తమ ఇద్దర్నీ పక్కపక్కనే చేర్చి నిలబెట్టాలన్నా మనసంతా వ్యాకులపాటుతో అసహ్యంతో కుంచించుకుపోతోంది. పిల్లవాడు ముమ్మూర్తులా తన పోలికలతోటే పుట్టాడు. ఏడాది వయసు దాటినా తండ్రి అంటే వాడికి తెలియదు. ప్రొద్దున హాస్పటల్‌కి వెళ్లేవరకూ తనూ ఆ తరువాత ఆయా సాయంత్రం తిరిగి తను వచ్చేవరకూ వాడికి మూడో వ్యక్తి తెలియదు. వనితకి కళ్లనిండా నీళ్లు వచ్చాయి. కొన్ని కొన్ని జాతకాలుకూడా వారసత్వంలా వస్తాయేమో. తను తండ్రికి దూరమైపోయినట్లే వీడూ తండ్రికి దూరమైపోయి...

వనిత ఆలోచనలు మరో దారి మళ్లాయి. తండ్రి యిప్పుడు హైద్రాబాద్‌లో అశోక్‌నగర్‌లో వుంటున్నాడు. అతని పిల్లలు యిద్దరూ తల్లితో వుండిపోయారు. అతను ఒక్కడూ అక్కడే క్లినిక్ పెట్టి వొంటరి జీవితాన్ని గడిపేస్తున్నాడు.

ఆమె లేచి వెళ్లి కొడుకు పక్కన పడుకుంది.

* * *

'నేను వెడుతున్నాను.' వనిత గోకుల్‌తో చెప్పింది. గోకుల్ విని వూరుకున్నాడు. ఆరునెలల మంచి యిద్దరూ మాట్లాడుకోవడమే మానేశారు. గోకుల్ చుట్టూ రంగు రంగుల సీతాకోకచిలుకలు తిరుగుతున్నాయి. ఒకసారి వాలిన చిలుక మరోసారి అతనివైపే చూడడంలేదు. అతనికీ చీకూ చింతా వున్నట్లు లేదు. త్రాగడం, తినడం సంపాదించడం ఖర్చుపెట్టడమే జీవితంగా మార్చేసుకున్నాడు.

'మీరు మీ యిష్టంవచ్చినట్లు వుండవచ్చు యిక. మనం విడిపోయేందుకు చట్టరీత్యా ఏర్పాట్లు చేసుకుందాం.'

'వూఁ'

శ్రీరంగా, మేనకా ఆమె వెళ్లిపోవడాన్ని చీం చిరిగిపోయినంత సామాన్యంగా తీసుకున్నారు.

వనిత విమానంలో కూర్చుంది. రెండేళ్లలో ఎంతో జీవితాన్ని చూసిన విరాగినిలా వుంది ఆమె మనసు. యింటికి చేరుకునేవరకూ శిలాప్రతిమ మాదిరే అయిపోయింది.

* * *

'గోకుల్ ఏడీ... గోకుల్ ఏడీ... గోకుల్ ఏడమ్మా', వనిత గుమ్మంలో అడుగు పెడుతూనే ప్రశ్నల పరంపరలు... నరహరి, శ్రీదేవి, యామిని, వేణుగోపాల్... ఆమె అందరివైపూ చూసింది. అంతవరకూ నిగ్రహంగా వున్న కన్నీరు మరి ఆగలేదు. నరహరిని పెనవేసుకుని 'మావయ్యా' అంటూ ఏడ్చేసింది.

నరహరి ఖంగారు పడ్డాడు. ఆమెను లోపలికి తీసుకువెళ్లాడు. టాక్సీలో వున్న పసివాడిని శ్రీదేవి ఎత్తుకుంది. కొత్తవాళ్ళనీ, అర్థం కాని భాషనీ పరిచయం లేని వాతావరణాన్నీ భరించలేనట్లు పిల్లవాడు పెద్దపెట్టున ఏడవసాగాడు.

వేణుగోపాల్ సామానంతా లోపల పెట్టించి టాక్సీని పంపివేశారు. యిప్పుడిప్పుడే మనవరాలి పెళ్లీ, కాపురం చూస్తూ ఆయన లేచి తిరగగలుగుతున్నారు. అతనికి అంతలోనే వీపుమీద చరిచినట్లు వనిత రాక కుప్ప కూల్చేస్తోంది. గోడని ఆసరా చేసుకుని బయటినుంచి లోపలికి వెళ్లారు.

చాలాసేపు ఏడ్చి... చివరకు అలిసిపోయి దుఃఖాన్నాపుకుని అంది వనిత: 'ఆయన... బావ మారిపోయాడు మావయ్యా. అతనికి నా అవసరం లేదు యింక...'

నరహరి వూహించాడు కొంత. ఆ మాట వింటూ అతను అదిరిపడలేదు. గాయంమీద గాయం

జరిగిన కథ 7 : తల్లి యామినిని చూడ్డానికి ఢిల్లీ నుంచి హైదరాబాద్ వచ్చిన డాక్టర్ వనితకి రైల్లో తారసపడ్డ ఎమ్. కె. గాంధీ తన అందంతో ఆమె హృదయంలో తిష్టవేస్తాడు. తనను ఎంతో ప్రేమగా చూచే మేనమావ భార్య శ్రీదేవి భర్తృ పరిత్యక్త అయిన తన తల్లిపట్ల నిర్దాక్షిణ్యంగా వుండటం బాధిస్తుంది వనితని. శ్రీదేవి నరహరిల రెండో కొడుకు గోకుల్ ఇంజనీర్. తనను పెళ్లాడమని గోకుల్ అనటంతో గాంధీ గుర్తుకొచ్చి ఎటూ నిర్ణయించుకోలేక పోతుంది వనిత. గతంలో... యామిని కిష్టం లేకపోయినా భగవన్నారాయణరావుతో వివాహం జరిపిస్తాడు తండ్రి వేణుగోపాల్. పాశ్చాత్య నాగరికతపై మోజున్న భర్త కోపతాపాలకి హడలిపోతుంది యామిని. తన మాటే నెగ్గాలనే రావ్ మనస్తత్వానికి ఎదురు తిరగాలనుకుంటుంది యామిని. చదువుకోకపోవటం అనర్హతగా యామినిని వదిలి లండన్ వెళ్లిన రావ్ అక్కడ మరో పెళ్లి చేసుకుంటాడు. గోకుల్‌తో పెళ్లయిన వెంటనే అమెరికా బయల్దేరిన వనిత తండ్రిని కలుసుకోవాలనుకుంటుంది. గాంధీ తండ్రి పట్నాయక్‌గారు రాజకీయవాది. గాంధీతోపాటే పట్నాయక్ ఆదరణలో పెరిగిన హరిజన యువతి కాదంబరికి గాంధీని వివాహమాడాలనుంటుంది. వనితకి వివాహ మయిందని తెలిసిన గాంధీ వ్యాకులత చెందుతాడు. గోకుల్ కోరుకునే సంఘ జీవనానికి అలవాటు పడలేకపోతుంది వనిత.

తగిలితే ఆ ప్రదేశం బహుశా మొద్దుబారుతుందేమో ? అతనికి ఎందరో స్వదేశంలో పెద్ద పెద్ద డిగ్రీలు తీసుకుని విదేశాలకు వెళ్ళిపోతున్న సంఘటనలు గుర్తుకు వస్తున్నాయి. విదేశాలకు వెళ్ళిపోతున్న విద్యార్థికులు క్యూలో నిలబడితే పామర జనంతో దేశం చాలా సువిశాలంగా కనిపిస్తోంది. రాష్ట్రానికి ఏ పదిమంది లెఖ్ఖనో మిగిలారు. మిగిలినవాళ్ళు సేద్యం చేసుకుంటూ అమాయకంగా అల్యూమినియం కంచాల్లో కొర్రలో, జొన్నలో, అన్నం పెట్టుకుని మిరపకాయ మహా ఆనందంగా నంజుకుని తింటున్నారు. అతనికి తిక్కగా వుంది. 'వెళ్ళనీ... యింకా వెళ్ళనీ అప్పుడే దేశం బాగుంటుంది' అతను పైకి అన్న మాటలు ఎవరికీ అర్థం కాలేదు. నరహరి స్వతహాగా చాలా మంచివాడు. అతను ఏ విషయాన్నయినా మరీ తేలికగా తీసుకునే వ్యక్తి. అటువంటి నరహరి గుండెలకి గునపం గ్రుచ్చుకుంది.

శ్రీదేవి పిల్లవాడికి పాలు పట్టిస్తోంది. కంట తడిపెట్టడం అంటే ఎరుగని ఆమె కళ్ళు సదా కాలువలమాదిరి స్రవిస్తున్నాయి. యామిని వెర్రి చూపుల్తో కూతురి వైపు చూడసాగింది. వాతావరణం సద్దుమణిగింది. వనిత రాగానే చుట్టుముట్టిన వాళ్ళందరూ యిప్పుడు ఎవరికివారే దొంగతనం చేసి దొరికిపోయినట్లు 'ఫీల్' అవుతున్నారు. వనితతో మాట్లాడాలన్నా భయంగా వుంది. వేణుగోపాల్ మాత్రం ఆమె గదిలోకి రాగలిగారు. 'నేనప్పుడే చెప్పానమ్మా అమెరికా వెళ్ళద్దని. నువ్వే వాడికి సపోర్ట్ యిస్తే పెళ్ళి చేసే కదా పంపుతున్నది అని సరిపెట్టుకున్నాను. చివరికి నీ బ్రతుకుని యిలా మేమే పాడుచేశాం.'

వనిత ఆయనవైపు చూసి నెమ్మదిగా అంది : 'ఇందులో మీరు చేసిందేముంది ? నా తల రాత.'

'అవును. అంతకంటే యింకేం అంటాము ? వాడు ఆ శ్రీరంగ ఏమైపోయాడు వీడిలా తయారౌతే.'

వనిత చిన్నగా నవ్వింది. ఆమె అకారణంగా నవ్వినా వేణుగోపాల్‌గారికి అర్థం అయింది ఆమె ఎంతటి బాధను అనుభవిస్తోందో ?

'వాళ్ళంతా అక్కడి వాతావరణానికి అలవాటు పడిపోయారు తాతగారూ. నేనే వాళ్ళతో ఏకం కాలేక నా చుట్టూ నేను గీత గీసుకున్నాను. అందుకే వాళ్ళు చేస్తున్న పనులు నాకు ఎబ్బెట్టుగానూ, మనం చేయలేనివిగానూ తోచాయి. మేనక అక్క ప్రతి విషయాన్నీ ఈజీగా తీసుకుంటుంది. బావ ఏం చేసినా ఆమెకు అభ్యంతరం లేదు' వనిత అంతవరకూ మాత్రమే చెప్పగలిగింది. ఆమె చెప్పలేని విషయాల్ని ఆయన అర్థం చేసుకున్నారు.

* * *

రెండు మూడు రోజుల తరువాత వనిత బయటికి వెళ్ళింది. ఇప్పుడు పిల్లవాడు కొద్దిగా అలవాటుపడుతున్నాడు. శ్రీదేవి వాడి ఆలనాపాలనా చూస్తోంది.

వనిత యిసామియా బజార్‌లో యింటికి కొద్దిదూరం వరకూ నడిచివెళ్ళి అక్కడ సందు మలుపు దగ్గర రిక్షా యెక్కి 'అశోక్‌నగర్' అంది. ఆమెకి రిక్షావాడితో బేరం చేయాలనిపించలేదు.

ఆమె ఇచ్చిన అడ్రసుతో వాడు అధునాతనంగా కట్టిన యింటి ముందు ఆపాడు. చుట్టూ ప్రహరీ నాలుగుమూలలా దేవదారు చెట్లూ, బోగన్‌విల్లా ఆర్చిలాంటి కట్టడం చూస్తూంటే ఆ వ్యక్తి యెంత ధనికుడో తెలుస్తోంది. ఆమె రిక్షా దిగి లోపలికి వెళ్ళింది. రిక్షావాడు కొద్దిదూరంలో చింతచెట్టు కిందికి వెళ్ళి వనితకోసం ఆగాడు. వెనుతిరిగి వాడు పైసలు అడగకుండా చెట్టు క్రిందికి వెళ్ళడం చూసిన వనిత తృప్తిగా గాలి పీల్చుకుంది.

లోపలికి వెళ్ళి తన విజిటింగ్ కార్డు లోపలికి పంపింది. డాక్టర్‌గారు లోపలే వున్నారు. పది నిమిషాల తరువాత 'రమ్మను' అని ఆయన అనడం వినిపించింది.

వనిత లోపలికి వెడుతూంటే గుండె అతివేగంగా కొట్టుకోసాగింది. ఆమె అడుగులు తడబడసాగాయి. ముచ్చెమటలు పట్టేనట్లు వొళ్ళంతా చల్లబడిపోతున్నట్లూ అనిపిస్తోంది. వనిత ఆయన వున్న గదిలోకి ప్రవేశించింది.

'కూర్చోమ్మా!' డాక్టర్ ఏ. బి. యన్. రావు... వురఫ్ ఆరాధ్యుల భగవన్నారాయణరావు అన్నారు.

ఆమె అతనివైపు కన్నార్పకుండా చూస్తూండిపోయింది రెండు మూడు సెకెండ్లదాకా. ఆయనకు యాభైయేళ్ళు దాటినట్లు స్పష్టంగా కనిపిస్తోంది వయసు. దృఢంగా వుంది అతని శరీరం. అతని నుదురు విశాలంగా వుంది. బట్టతల అతని విజ్ఞానానికి నిదర్శనంగా కనిపిస్తోంది. అతని కళ్ళు ఆకర్షణీయంగా విజ్ఞానం అంటే ఎక్కడో లేదు యిక్కడినుంచే వచ్చింది అని చెబుతున్నట్లు కళకళలాడుతున్నాయి. అతను అప్పుడే కోసిన యాపిల్ పండు మాదిరిగా వున్నాడు.

'ఏం కావాలమ్మా !' తిరిగి ఆయన ప్రశ్నించడంతో ఉలిక్కిపడింది. ఆమె పరధ్యానం పూర్తిగా తొలిగిపోయింది.

నెమ్మదిగా అంది : 'మిమ్మల్ని చూడాలని చిన్నప్పటినుంచీ అనుకునేదాన్ని. ఒక్కసారి చూశాను. కానీ యెక్కువసేపు మాట్లాడలేదు.'

'ఆఁ ఆఁ !' ఆయన జ్ఞాపకాలు త్రవ్వుకుంటున్నట్లు అన్నాడు. 'ఎక్కడో చూశాననుకున్నాను. ఇప్పుడు గుర్తుకువస్తోంది.'

'డాక్టర్ !' వనిత భీకర సంగ్రామాన్ని ఒంటరిగా ఎదుర్కోవాలని నిశ్చయించుకుంది. ఆమె ఆయనవైపు ఆరాధనగా చూస్తోంది.

'చెప్పమ్మా !'

'మీరిప్పుడు వొంటరిగా వుంటున్నారుకదండీ!'

'ఔనమ్మా !'

'మీ దగ్గర కేవలం కంటికోసం వచ్చేవారేకాక మరే రోగులూ వుండకూడదా ?'

చిన్నగా నవ్వి, 'డాక్టరైన తరువాత ఏ పేషెంట్లనైనా భరించాలి. అయినా ఎక్కువభాగం నాదగ్గరకి కంటి రోగులే వస్తారు. అది బట్ నాచురల్ కదా.'

ఆమె చేతి గోళ్ళవైపు కాస్సేపు చూసుకుంది. ఆ తరువాత అయనవైపు పరిశీలనగా చూస్తూ అంది: 'నాకు ప్రస్తుతం వుద్యోగంలేదు. వుద్యోగం



[illegible]
లేను మీరు నాకు కావలసినవారు కనుక యిక్కడికి వచ్చాను.'

రావుగారు అయోమయంగా చూశారు అంతటితో ఆయన సందేహాన్ని మనసులోనే వుంచుకోలేకపోయారు 'నేను నీకు కావలసిన వాడినా ?'

'అవునండి నేను .నేను ఆరాధ్యుల యామిని కూతుర్ని '

కత్తివాటుకి నెత్తురుచుక్క లేనట్లయింది ఆయన మొహం కుర్చీలో కూర్చున్న వ్యక్తి లేచి నిలుచుని నిలువెల్లా కంపించిపోసాగారు

'అంటే మీ అమ్మ యామిని నాభార్య !' ఆయన ఆపైన మాట్లాడలేనట్లు నిస్సత్తువగా వుండిపోయారు

'ఔనండి.'

'నువ్వేం చేస్తున్నావమ్మా ?'

'ఏమీ చేయడం లేదండి '

'మీరెక్కడ వుంటున్నారు ?'

'తాతగారు యిసామియా బజార్లో వుంటున్నారు '

'నువ్వేం చదువుకున్నావు ?'

'మీరు నన్ను గుర్తుపట్టలేదు ఒకే ఒకసారి లండన్‌లో చూశాను '

'నువ్వు లండన్ కూడా వచ్చావామ్మా !'

'మిమ్మల్ని చూడాలని కోరిక కలిగి మీ కోసం వచ్చాను తరువాత పరిచయం చేసుకోకుండానే వచ్చేశాను నేను చిల్డ్రన్స్ స్పెషలిస్ట్‌ని '

'అలాగా', రావుగారు లేచి పచార్లు చేస్తూ 'అమ్మా .' అని పిలిచారు

వరంగల్ జిల్లాలోని పైఖాత వసప్పవద్ద 'చక్రధారి' అవుట్‌డోర్ షూటింగ్‌లో జయమాలిని (ఫొటో: శ్రీధర్)



డాక్టర్ వనిత

వనిత ఆయనవైపు చూపింది

'పేరు చెప్పావు కాదు.'

'వనితండి'

ఆయన మాట మాటకీ కర్చీఫ్‌తో మొహం తుడుచుకుంటున్నారు చెమట పట్టడంలేదు కానీ శరీరమంతా స్వేద బిందువులతో తడిసినట్లు అనుభూతి కలుగుతోంది ఆయనకు యామినిని చూడాలని వున్నట్లుంది స్వరం తగ్గించి 'మీ అమ్మ బాగుందామ్మా' అని అడిగారు

వనిత తల వూపింది

ఈసారి పచార్లు చేయడం ఆపి ఆమె దగ్గరకి వచ్చారు ఆమె కుర్చీ వెనుక కాసేపు నించున్నారు ఆ తరువాత ముందుకు వచ్చారు ఆమెవైపు ఆమె కళ్ళల్లోకి సూటిగా చూస్తూ 'అమ్మా నిన్ను నేను ఒక్కసారి గుండెల్లోకి తీసుకోనా' అన్నారు ఆర్ద్రంగా

వనిత ఆశ్చర్యమో, సంభ్రమమో, అదే అవస్థలో వుండిపోయిందో కుర్చీలోంచి లేవలేకపోయింది రెండు నిమిషాల వరకూ ఆయనవైపు రెప్ప వేయకుండా చూస్తూండిపోయింది రెండు క్షణాల తరువాత ఆమెకి చలనం వచ్చినట్లయింది లేచి నిలుచుంది

పై వారమే

ఆమెకేం కావాలి?

ఆయన భుజంచుట్టూ చేతులు వేసి 'నాన్నగారూ' అంది జీవితంలో మొదటిసారిగా

ఆయన ఆమెను దగ్గరకు తీసుకుని శిరస్సు మీద చేయి వుంచారు కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి అవి ఒకదానివెంట మరొకటి బొట్లు బొట్లుగా రాలి ఆమె శిరస్సును అభిషేకం చేస్తున్నాయి తలెత్తి ఆయన మొహంలోకి చూసి కొద్దిగా దూరం జరిగింది

ఆయన కూడా యధాస్థితికి వచ్చినట్లు ఆమె ఎదురుగా వున్న కుర్చీలో కూర్చుని నిశితంగా చూడ సాగారు

వనిత గొంతు విప్పి నెమ్మదిగా అంది 'మీరు ఒక్కరే వుంటున్నారని తెలిసి నేను ఎవరికీ చెప్ప కుండా వచ్చాను ఇక్కడికే వస్తున్నట్లు ఎవరికీ తెలియదు. తెలుస్తే అసలు నన్ను బయటికే వెళ్ళ నిచ్చేవారు కాదు అమ్మ బావుంది ఆమె మిమ్మల్ని మరిచిపోలేదు '

'ఈ కారూ, ఈ బంగ్లా యివన్నీ చూసి కూతురిగా హక్కుని సద్వినియోగం చేసుకుందుకు వచ్చానని మీరు అనుకోవద్దు నాన్నగారూ నాకు ఎల్లకాలం రక్షగా వుండే నీడ కావలసి మీ దగ్గరకి వచ్చాను. మీ డబ్బూ, హోదా, పలుకుబడీ వీటిని నాకోసం ఖర్చు చేయనవసరంలేదు. నా బిడ్డకీ, నాకూ మీ నీడచాటున ఆశ్రయం కావాలి అంతే.'

'అంటే రావుగారి మొహంలో అనేక ప్రశ్నలూ సందేహాలూ

'స్త్రీకి కొన్ని భద్రతలు కావాలి నాన్నగారూ తండ్రి వున్న పుట్టిల్లో, భర్త వున్న మెట్టినిల్లో ఆమెను సురక్షితంగా వుంచుతాయి నేను రెంటికీ చెడిన రేవడిని '

'అమ్మా వనితా !' ఆయన గొంతులో బాధ స్పష్టంగా వినిపిస్తోంది

వనిత కళ్ళు దించుకుంది ఆమె కళ్ళల్లో నిండిన నీరు చెంపలమీదకు చేరింది

'నువ్వు పెద్ద చదువులు చదివావుకదా ' ఎంత మూర్ఖుడు అతను ' ఆ తరువాత ఏం మాట్లాడాలో తోచలేదు ఆయన మాటలకోసం వెతుక్కుంటున్నారు

'మనిషికో రకం పిచ్చి ఎవరి పిచ్చి వారి కానందం కొందరు చదువు లేదని వదిలేస్తే మరికొంతమంది సొసైటీలో తమకు కావలసి.. రీతిలో నడుచుకోవడంలేదని మరికొంతమంది వదిలేస్తారు '

ఆయన మొహంలో కత్తివాటుకి నెత్తురుచుక్క లేదు

'నాన్నా !' వనిత కొంత చనువుగా, మరికొంత భయంగా, దీనంగా పిలిచింది

'ఏమ్మా !'

'మీరు ఒక్కరే వుంటున్నారేం నాన్నా ! ఆవిడ ఏదీ ?'

శుష్కహాసం చేశారాయన తలవైపు చేత్తో చూపించి అన్నారు 'ఈ తలమీద పూర్వం విగ్గు పెట్టుకున్నాననిపించే క్రాపు వుండేది ఈ మొహంలో యెంత తేజస్సు వుండేదో నాకే ఆనవాలు తెలియకుండా పారిపోయింది '

'ఆమె నా దగ్గర విడాకులు తీసుకుని వెళ్ళి పోయి కూడా చాలా కాలం అయిపోయింది పిల్లల్నయినా నా దగ్గరకు పంపుతుందనుకున్నాను కానీ ఆమె ఆ వుపకారం కూడా చేయలేదు

'అన్నీ మన మంచికే ఈ విధంగానైనా నేను శిక్షని అనుభవించేందుకు అవకాశం వచ్చింది అంతేచాలు '

వనిత ఆయనవైపు చూసింది ఆయన బట్టతల విజ్ఞానానికి ప్రతీకలా కనిపిస్తోంది ఆ మొహంలో ఎంతో బాధ కనిపిస్తోంది ఆమె మరుక్షణం వాచీ చూసుకుని 'నేను వెళ్ళొస్తాను నాన్నా ఏ సంగతీ మీరు నాకు ఎప్పుడు చెబుతారో తెలుసుకునేందుకు మరో వారం రోజుల్లో వస్తాను' అంది

ఆయన హఠాత్తుగా ప్రశ్న వేశారు ! 'అప్పుడే వెళ్ళిపోతున్నావా '

'మరి వెళ్ళాలి అమ్మ చూస్తూంటుంది పిల్లవాడు ఏడుస్తాడు' అంది లేచి నిలుచుంటూ

ఆయన వీధి గుమ్మం వరకూ వచ్చి ఆమెను సాగనంపారు వనిత వెనుతిరిగి చూస్తూ రిక్షా ఎక్కింది రిక్షా వీధి మలుపు తిరిగేవరకూ ఆ గేట్లోనే నిలుచున్నారు రావుగారు

[ఇంకా వుంది]

ఇప్పుడు! చురుకైన జీవనంకోసం. శక్తినిచ్చే 'యింధనాన్ని' సేవించండి.



బూస్ట్

మాల్ట్ చాకొలెట్ మిల్క్ డ్రింకు

మీ కార్యక్రమాన్ని ప్రతి రోజు ఉత్సాహంగా ప్రారంభించడంకోసం మీకు కూడా, రైలు మోసరుగా, యింధనం కావాలి శక్తినిచ్చే యింధనం మిమ్మల్ని రోజల్లా చురుకుగా వుంచి ఎక్కువ పనులు చేసుకునేటట్లు చేస్తుంది. అందుచేతనే ప్రతి ఉదయం మీకు బూస్ట్ కావాలి ముఖ్యంగా పనిలోనూ, ఆటల్లోనూ అదనపు శక్తిని వినియోగించే మీ పిల్లలకి కావాలి. వారికి బూస్ట్ యివ్వండి ఇది కొత్త మాల్ట్ చాకొలెట్ మిల్క్ డ్రింకు. పౌష్టికాహారం గురించి సంపూర్ణంగా తెలిసిన 'హార్లిక్స్' ఉత్పత్తిదారులు తయారు చేసినది. బూస్ట్‌ని పూర్తి మీగడ పాలు, గోధుమ, బార్లీ మాల్ట్, కోకోలతో తయారు చేసారు ఇందులో సహజమైన విటమిన్లు, ఖనిజాలు వున్నాయి

బూస్ట్‌లో, యిటువంటి మరే యితర చాకొలెట్ డ్రింకులోను లేనంత ఎక్కువగా పాలు వున్నాయి. బూస్ట్‌లో మరింత ఎక్కువగా పాలు వున్నాయంటే, మీ పిల్లలు పెరగడానికి మరింతగా పోషక పదార్థాలు, మరింతగా మాంసకృత్తులూ లభిస్తాయన్నమాట. బూస్ట్‌లో ఎక్కువగా పాలు వుండటంవల్ల ఎక్కువగా మీగడగా వుంటుంది. మీకు ఆ రుచి తెలుస్తుంది.

అంతేకాదు, బూస్ట్‌కి, మీ కుటుంబమంతా కూడా ఎంతో యిష్టపడే మాల్ట్ చాకొలెట్ రుచి, సువాసన వున్నాయి. మీ రోజుని ప్రారంభించేందుకు యిది అద్వితీయమైన మార్గం — ప్రతి రోజూ

రెండు సైజులలో లభిస్తుంది.

'హార్లిక్స్' ఉత్పత్తిదారులనుంచి.

B 4133-Tel.

ఆంధ్రప్రదేశ్, కేరళ మరియు తమిళనాడులలో మాత్రం లభిస్తున్నది.

బైస్కోపు బాతాఖానీ

ప్రేక్షకులు ఎన్ని రకాలో తెలియదుగాని తరగతులు మాత్రం నాలుగు రూపాయల నుంచి ముప్పావలా దాకా కాబోలు – థియేటర్ "హంగు"ను బట్టి నాలుగైదుంటాయి! ప్రేక్షక సంఘాలు మాత్రం మూడు రకాలు... అభిమాన సంఘాలు అంటే ఫాన్స్ అసోసియేషన్స్ వీటి పనుల్లో అవార్డులు యివ్వడం కూడా ఒకటి... అనక తారల అభిమాన సంఘాలు... సరే! వీటి పని అందరికీ తెల్సు... విడుదల సంబరాలు చేయుట తోరణములు కట్టుట... పూలమాలలు రువ్వుట గట్రా... కాగా యిప్పుడు ఫిలిమ్ సొసైటీలు వొస్తున్నాయి. వీటిలో విజయవాడ ఫిలిమ్ సొసైటీ అని ఒకటుంది... దీన్నే వి. ఫి. సొ. అంటున్నారు. ఇలాంటి సంఘాలే యింకా కొన్ని చోట్ల వెలుస్తున్నాయి. అంటే పై సంఘాలకన్నా ఫి. సొ. లు భిన్నమైనవే నన్నమాట.

ఉత్తమాభిరుచి, యితర భాషల్లో వచ్చిన అవార్డు చిత్రాల్ని చూడాలన్న 'దురద' వున్నవాళ్ళకి యీ ఫిలిమ్ సొసైటీలు వెదుకబోయిన తీగెలు... అడబోయిన తీర్థాలు.

వి. ఫి. సొ. వాళ్ళీమధ్య 'చిత్ర సంస్కార' అన్న పేపరు కూడా పెట్టుకున్నారు... బాగుంది. వాళ్లే సత్యజిత్ రాయ్‌గారి బైస్కోపులు కొన్ని ప్రదర్శించారు. సత్యజిత్ రాయ్‌గారి సినిమా

ఫిలిమ్ సొసైటీలు

ఆదివారానికోటి చొప్పున చూసే భాగ్యం కలగడం 'భాగ్య'మే మరి.

బెంగాలీ భాష రాకుండా రాయ్‌గారి సినిమాల్ని 'చూడ్డం' ఎలాగూ చేశాను కాని రాయడం బాగుంటుందా? అనుకున్నాను. కాని, సత్యజిత్‌రాయ్ బైస్కోపులకు వచ్చిన అంతర్జాతీయ అవార్డులు యిచ్చినవాళ్ళు కూడా బెంగాలీవాళ్ళు కారు... బెంగాలీ వచ్చినవాళ్లు కారు... వాళ్లకి రసగుల్లాల సంగతి కూడా తెలియకపోవచ్చును. కాని సబ్ టైటిల్సు పట్టుకు ఎలాగో కథని అర్థం చేసేసు కోటం కష్టం కాదు... కాని యిక్కడే సత్యజిత్ రాయ్‌గారి గొప్పతనం మనకి గొప్పగా కనపడుతుంది.

బెంగాలీ రాకపోయినా వాటిని చూడొచ్చును. డైలాగుల్లో లేని సందర్భాల్లో అతను చూపించే బొమ్మలు మనకి మన భాషలో కొత్త అర్థాల్ని స్ఫురింపచేస్తాయి!

సత్యజిత్‌రాయ్ చిత్రకారుడు కమ్మర్షియల్ ఆర్టిస్టు, కథకుడు మాత్రమే కాకుండా సంగీత విద్వాంసుడు కూడా అవటంతో "దర్శకుడు" అన్న మాట అతనిపట్ల సార్థకత పొందుతుంది... తను "పాత్ర"ని కాచి వడబోసి చూసి అది మనకి చూపిస్తాడు. ఈ తమాషా ఒక్కటేనా? మంచి ఎడిటర్ కూడా అవడంతో మనకి [వొలిచిన అరటి పళ్ళు తినే అలవాటుంటే చెప్పలేముగాని] రసానుభూతితోపాటు, భావోద్వేగం కూడా కలుగుతుంది.

'గోపీ గాయన్ బాఘా బాయన్' అన్న పిల్లల సినిమా తీసాడాయన. అంటే గోపీ పాడుతాడు. బాఘా డోలు వాయిస్తాడు అన్న కథ అది.. ఇందులో చెవులు మూసుకున్నా, చూడటానికి – కళ్ళు మూసుకున్నా వినటానికి– రెండూ వున్నవాళ్ళకి పదే పదే మననం చేసుకుని, ఆనందించటానికి చాలినంత 'గారడీ' 'పేరడీ' చూపించి 'రాయ్' కమ్మర్షియల్‌గా కూడా తను తల్చుకుంటే మిగతా వాళ్లని తినేస్తానని బెదిరించాడు. కమ్మని పాటలు తానే చేశాడు. పాత చిత్రం "జల్సాఘర్" "తీన్ కన్యా"లు కూడా చూస్తే 'రాయ్'గారికి గల స్వయం ప్రతిభ దిన దిన ప్రవర్ధమానమై, రాణిస్తున్నది అనిపిస్తుంది – సందేశం లేని చిత్రాలే, కొన్ని ఆయనవి కాని... రసానుభూతిని కలిగించి – మన లోపల ఎక్కడో దాక్కున్న ఉత్తమాభిరుచిని మేల్కొలిపే శక్తి ఆయనకి పుష్కలంగా వుంది... "రాయ్" బెంగాలీవాడైపోయాడన్న 'కడుపు మంట' ఉడుకుమోత్తనం మనకి ఎలాగూ వుంటుంది... తప్పదు. కాని 'రాయ్' సినిమాలు మాత్రం గొప్పవి!

— వీరాజీ

డాక్టర్ సలహాలు

ఎస్. పి. – వైజాగ్

నా వయస్సు 20 సం.లు. అందరూ నాకు తెలివితేటలు, చురుకుదనం మొదలయినవి లేవంటున్నారు. ఎవరు ఏ పని చెప్పినా నేను సరిగా చేయలేను. నా తెలివి సరిగా పెరగాలంటే ఏం చేయాలి?

★ ఒక మనిషిలో తెలివితేటలనేవి ప్రకృతి సిద్ధంగా అంటే "గర్భాశయ ప్రకృతి" అనబడే శిశువుగా తల్లి గర్భంలో ఏర్పడినప్పటినుంచి; పుట్టిన తర్వాత, ఎదురైన అవకాశాలు, పరిస్థితుల ప్రభావాలు, తోటివారి ప్రాపు, తలిదండ్రుల పెంపకం; మొదలయిన అంశాలపై ఆధారపడి వుంటాయి.

ప్రకృతిసిద్ధంగా ఏర్పడని తెలివితేటలని ప్రకృతి సిద్ధంగానే క్రమేపీ అలవరచుకోవాలిగాని మందులు–మాకులు వాడటంవల్ల తెలివిని పెంచటం అనేది వృథా భ్రమే! చురుకుతనం మొదలయినవి లేకపోవటం ఏ వ్యాపకం లేక కొన్ని సం.ల బాటు పని పాటా లేకపోవటంవల్ల ఏర్పడే ఒక అలవాటు మాత్రమే.

కె. ఆర్. – ఏలూరు

నా వయస్సు 17 సం.లు నాకు మొదలు ఎడమబుగ్గ వాచినది. దానికి మందువాడాను వాపు తగ్గి బుగ్గమీద బిళ్లరూపంలో గడ్డకట్టింది. అప్పుడప్పుడూ నొప్పిగా వుంటుంది. దీనికేమి చెయ్యాలి?

★ మీ వయస్సునిబట్టి మీకు ముందుగా ఏర్పడిన "బుగ్గవాపు" అక్కడి 'మొటిమను' గిల్లటానికి ప్రయత్నించి విఫలంచెంది లేక కొద్దిగా మాత్రమే మొటిమలోని చీముని తీయగలిగారని, మిగిలినచోట, వత్తిడివల్ల నెత్తురు గడ్డకట్టి, చీము మిగిలిపోవటంవల్ల, ఆ ఫలితంవల్ల అక్కడి భాగం వాపుగానే నిలిచిపోవడం, అదేకారణంవల్ల ఆచోట చీము క్రొత్తగా ఏర్పడే సమయాలలో నెప్పి రావటం జరుగుతుందని ఊహించవలసివస్తున్నది. ఈ వాపు అసహ్యకరంగాఉంటే శస్త్రవైద్యుల సహాయం అర్థించి చిన్న "గంటు" పెట్టి, గడ్డ కట్టిన రక్తాన్ని చీముని తీసివేసి, పుండు మానటానికి మార్గాలు చెపుతారు.


ఎమ్. ఎల్. – మచిలీపట్నం

నా వయస్సు 19 సం.లు. నాకు 2 నెలల నుండి ఎడమతొంటి, ఎడమకాలు నొప్పిగా వుంటున్నది. మందులు, ఇంజక్షనులు వాడినాను కాని తగ్గలేదు.


★ ఏదైనా ఒక వైపున కాళ్ళు, తుంటిభాగం, తొడభాగం, పాదం మొదలయిన భాగాలు "లాగటం"గా కాని, నెప్పిగాగాని, ఉంటే, ఆ ప్రదేశాలకి సంబంధించిన నరం (లేక నరాల) పైన వత్తిడి, రాపిడి, మొదలైనవిగాని, ఆనరం ఆదిలోనే ఏర్పడే కలిగే మార్పులు; ఆనరం ప్రక్కనఉన్న భాగాలలోని మార్పుల ప్రభావం ముఖ్యకారణాలయి ఉంటాయి. కాళ్ళలో వెళ్ళే నరాన్ని "సయాటిక్ నర్వ్" అంటారు. ఈనరం పిరుదుల మధ్యభాగంలోని వెన్నెముక చివరి భాగంనుంచి, గర్భాశయం ప్రక్కగా (పెల్విస్) అనే తుంటివద్దగల ఎముకల గూడుయొక్క ప్రక్కగోడల మీదనుంచి, పిర్రలలోనికివచ్చి తుంటె భాగంలోని కీలుమీదుగా తొడవెనుక భాగంనుంచి కాళ్ళ, వ్రేళ్ళ వరకు–వెళుతుంది. ఈ నరం స్త్రీలలో ఎక్కువగా, గర్భాశయపు రోగాలవల్ల గాని (వాపు లేక ఫైబ్రాయిడ్ అనే గడ్డ మొదలయిన వాటివల్ల); పెల్విస్‌లోని (మూత్రాశయం, గర్భ సంచి మొ.వి ఉన్న తుంటెవద్దగల ఎముకలగూడు) గర్భాశయం ఇతర జననేంద్రియాలకి సంబంధించిన లింఫ్‌గ్రంథులు వాయటం వల్లగాని ఈనెప్పి రావచ్చు. వయస్సు మీరినవారికి ఎముకల రాపిడి నరానికి తగలటంవల్ల నెప్పివస్తుంది. దీనికి సరి అయిన చికిత్స మీరు లేడీ డాక్టర్‌ని కలుసుకొని పరీక్ష చేయించుకొని వారి ఫలితాలోచనల ప్రకారం, నడచుకొనటమే!

—డా. కె. వెంకటేశ్వరరావు

పెరిగే ప్రతి దశలోనూ శరీరానికి కావాలి కాల్షియం-శాండోజ్®





స్విట్జర్‌లాండ్‌లోని శాండోజ్ వారిచే రూపొందించబడిన ప్రపంచంలోని అత్యుత్తమమైన కాల్షియం.
కాల్షియం, గర్భంలోని శిశువు ప్రథమ దశలోనే పాప పళ్ళలోనూ, ఎముకలలోనూ చేరు కోవటం మొదలెరుతుంది. పుట్టబోయే శిశువుకు శీఘ్రగతిలో ఎక్కువగా కాల్షియం కావాలి. అందుకే, మీకు మామూలు కన్న రెండు రెట్లు కాల్షియం కావాలి.
మీరు తొందర గానే కాల్షియం-శాండోజ్ తీసు కోవటం మొదలెట్టండి.



పాప ఎముకలు, పళ్ళూ పటిష్టత కోసం కాల్షియం లభించేది పాలిచ్చి పెంచే తల్లి ద్వారానే. ఆమెకు మామూలుకన్న మూడు రెట్లు కాల్షియం అవసరం.

పెరిగే పాపకు పటిష్టమైన ఎముకలూ, గట్టి పళ్ళ కోసం కాల్షియం ముఖ్యావసరం.
అందుకే, పెద్ద వాళ్ళ కన్న, పాపకు కాల్షియం ఎక్కువగా కావాలి!





కాల్షియం ప్రతి దశలోనూ, ప్రతి వయసులోనూ, శరీరానికి కీలకమైన అవసరం. మరి కాల్షియం-శాండోజ్‌లో, కాల్షియం ఉత్తమోత్తమైన రూపంలో ఉంది. రోజుకు రెండు సార్లు, రెండు లేదా మూడు రుచిగల, రాస్ప్ చెరీ-వాసన గల కాల్షియం-శాండోజ్ బిళ్ళలు, మీకు అవసరమైన కాల్షియం యిస్తాయి. దానితో బాటే విటమిన్ సి, డి మరియు బి$_{12}$.

శాండోజ్‌ను విశ్వసించండి-ప్రపంచమంతటిలో కాల్షియం తయారీలో అగ్రగాములు.

SANDOZ

కాల్షియం-శాండోజ్®
బిళ్ళలు ప్రతి రోజూ ప్రతి వారికీ

dCA/CS/15 F TEL.



దాన–వీర–శూర–కర్ణ'లో ఎన్.టి.ఆర్. వరలక్ష్మి (ఫోటో : శ్రీధర్)

"దాన-వీర శూర కర్ణ" షూటింగ్‌లో ఒకనాడు

రామకృష్ణ స్టూడియో బయట రోడ్ చాలా రద్దీగా ఉంటుంది. లోపలి ప్రపంచమే వేరు!

ముందు ఒక కోట ప్రాకారాలు ఎదురయ్యాయి. నల్లటి రాయితో కట్టినదానిలాగ ఉండాలని, రంగులు వేశారు... స్టూడియో ఫ్లోరు బయట ఎన్. టి. ఆర్ గారి కుమారులు ఇద్దరు ఉన్నారు.

కృష్ణ, సాయికృష్ణలు ఇద్దరూ ఎంతో మర్యాదగా మమ్మల్ని లోపలికి తీసుకువెళ్ళారు. లోపలి ప్రపంచం ఇంకా మారిపోయింది! చాలా ఎత్తయిన చూరు కింది చోటంతా సన్నటి పొగతో నిండి ఉన్నట్లు కనిపించింది. ఫ్లడ్ లాంపుల వెలుతురు ఈ పొగ మరింత దట్టంగా కనిపించేట్లు చేస్తోంది... ఒకచోట ఆకులు లేని చెట్టు మోడు, అక్కడక్కడ చిన్న మొక్కలు... అర్ధచంద్రాకారంలో బాక్ గ్రౌండ్ సీనరీ... గుట్టలు, నది కొండలు. కొండల మధ్య సైనిక స్థావరాల్ని (కాంపులు) సూచించే బొమ్మలు... చెట్టు మోడు పక్కన శ్రీ రామారావుగారు కర్ణుడి వేషం వేసుకుని కూచుని ఉన్నారు... అందరికీ ఏవేవో చెబుతున్నారు... డయలాగులు వల్లిస్తున్నారు... కొంత సేపటి తర్వాత కుంతిగా శ్రీమతి ఎస్. వరలక్ష్మి వచ్చి కూచున్నారు... ఒక అబ్బాయి గ్లిసరిన్ సీసా అందిస్తే కర్ణుడు కళ్ళకి తడుముకుని ఉద్వేగంతో ఇటూ అటూ నడుస్తూ కుంతిని ఎత్తిపొడుపు మాటలు అన్నాడు. రెండు మూడు రిహార్సల్సు జరిగాయి. (ఒకసారి కుంతి పరధ్యాన్నంతో మందలింపుగా 'కర్ణా!" అని ఆక్రోశించటం మర్చిపోతే సంభాషణల పుస్తకం పట్టుకుని ఉన్నాయన గుర్తు చేశారు... ఆమె 'క్షమించ'మని కోరి మామూలుగా అభినయం చేశారు.) అంత పనిలోనూ ఎన్. టి. ఆర్. గారు వచ్చినవాళ్ళందరినీ పలకరించి, మర్యాద చేసి, టీ ఇప్పించి, పరిచయాలు చేస్తూ ఆ సీన్ ముగించారు. స్టిల్ ఫొటోగ్రాఫర్ శ్రీ శ్రీధర్ ఒక బొమ్మ తియ్యపోయారు. ఇది గమనించకుండా శ్రీమతి వరలక్ష్మి వెళ్ళిపోతూ ఉంటే శ్రీ రామారావు గారే ఆమెని పిలిచి స్టిల్ ఫొటోకి వీలు కల్పించారు.

షూటింగ్ అయిపోయిన తరువాత రామకృష్ణ స్టూడియో అధిపతి వచ్చినవాళ్ళకి స్టూడియోని చూపించారు. కుమారులు హరి, బాల, సాయి కృష్ణలు కూడా ఆయనకి తోడుపడ్డారు.


ఒకచోట దుర్యోధనుడి దర్బారు; ఇంకొకచోట అతని అంతరంగిక సభ (సింహాసనంతో సహా); ఇంకా మరొకచోట మయసభ నిర్మాణానికి సన్నాహాలు; ఎక్కడ స్థలం ఉంటే అక్కడ రథాలు, ధ్వజ స్తంభాలు, కవచాలు, ఉష్ణీషాలు... రామకృష్ణ స్టూడియోలో మహాభారత కాలం గుర్తు తెప్పించటానికి ఎంత కృషి జరుగుతోందో చెప్పలేము... "ఐ మస్ట్ రిటయిర్ ఎండ్ ఎలివ్ అదర్స్ టు డూ సమ్ వర్క్..." అన్నారు శ్రీ రామారావుగారు యథాలాపంగా ఒకసారి... "వాట్ సో సూన్ సార్!" అన్నారు శ్రీ శ్రీధర్. తక్కినవాళ్ళుకూడా "అబ్బే అదేం మాట..." అని నొచ్చుకున్నారు... 'దాన వీర శూర కర్ణ' నిర్మాణం కోసం నందమూరి తారక రామారావుగారు చేస్తున్న కృషిని చూస్తూ ఉంటే, ఆయన తీసుకుంటున్న శ్రద్ధని చూస్తూ ఉంటే, పడిన కష్టాన్ని చూస్తూ ఉంటే రిటయిర్మెంట్ అనే మాట అప్రస్తుతం అనిపించక తప్పలేదు అక్కడివాళ్ళకి. [స్వ. వి.]



'గీత్ గాతా చల్'లో సారిక

శ్రీశ్రీ సమకూరుస్తున్నారు.

కళాభినేత్రి వాణిశ్రీ కథానాయికగా నటించే



బాలు అమృతగానం

జగపతి ఆర్ట్ పిక్చర్ వారి "బంగారు బొమ్మలు" వర్ణ చిత్రం షూటింగు నవంబరు 16 నుంచి అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఆరంభం అనెడి వార్త పాఠకులకు తెలుసు.

ఆ చిత్రం కోసం ఆచార్య ఆత్రేయ వ్రాసిన మూడు పాటలు నవంబరు ఎనిమిది...తొమ్మిది... పది తేదీలలో రికార్డింగ్ జరిగాయి.

అక్కినేనిగారికి బాలసుబ్రమణ్యం స్పెషల్ యింటరెస్టుతో పాడిన నిజాన్ని ("మంచి మనసులు"తో శోభన్‌కు బాలు పాడడం ప్రారంభమైంది) శ్రీ రాజేంద్ర ప్రసాద్‌గారే బాలుకు ఈ కొత్త అవకాశాన్ని యిచ్చారు.

బెనగల్ చిత్రం ఎప్పుడు ?

రవిరాజ్ ఇంటర్నేషనల్ బ్యానరుపై కేశిన జయరాం, కె. వెంకట్రామరెడ్డి ప్రప్రథమంగా తెలుగులో ప్రపంచ ప్రఖ్యాత దర్శకుడు శ్యాంబెనగల్ దర్శకత్వంలో, ఓ వర్ణ చిత్రాన్ని నిర్మిస్తున్నట్టు పాఠకులకు యిదివరకే తెలిపాను. ఆ చిత్రం షూటింగ్ ఎప్పుడుంటుందని నిర్మాత జయరాంగార్ని యిటీవల కల్సినపుడు అడిగాను. "డిశంబర్ 15 నుంచి వుంటుంది. గోదావరి, మచిలీపట్నం, హైద్రాబాద్, మున్నగు పరిసర ప్రాంతాల్లో షూటింగ్ జరుగుతుంది" అన్నారు జయరాం.

మరాఠీ నవల ఆధారం

"కొండోరా" అనే మరాఠీ నవల ఆధారంగా నిర్మింపబడే యీ ఈస్ట్‌మన్ కలర్ చిత్రానికి సాంకేతిక శాఖలకు వుద్దండులు పని చేస్తున్నారు.

దర్శకత్వాన్ని శ్యామ్ బెనగల్, స్క్రీన్‌ప్లేను గిరీష్‌కర్నాడ్, సంగీతాన్ని వనరాజ్ భాటియా, శ్రీశ్రీ సమకూరుస్తున్నారు. అందరూ క్రొత్తవారు పోషిస్తారని జయరాం చెప్పాడు. కొందరు ప్రముఖ తెలుగు నటులు యీ చిత్రంలో నటించడానికి సుముఖంగా వున్నట్టు తెలుస్తోంది. చిత్రంలోని పాత్రలకు మేకప్‌వుండదు.

లతామంగేష్కర్ గానం

బెనగల్ దర్శకత్వంలో తయారయ్యే యీ చిత్రంలోని పాటలను స్వీట్ లత (లతామంగేష్కర్) పాడడానికి అంగీకరించినట్టు, మేల్ కారెక్టర్స్‌కు పాటలంటూ వుండడం జరిగితే, బాలసుబ్రమణ్యం పాడడం జరుగుతుందని నిర్మాత జయరాం చెప్పారు.


కారణం ఏమిటి ?

తెలుగులో యింతమంది వుండగా, బెనగల్‌గారి దర్శకత్వంలో చిత్రం తీయడానికి కారణమేమిటి ? అన్న నా ప్రశ్నకు జయరాంగారి సమాధానం యిలా వుంది.

అమధ్య అంకుర్ చిత్రం విడుదలైనపుడు తెలుగులో "అంకుర్" తీస్తే బాగుంటుందని కొందరనుకున్నారు. "అంకుర్" తీయడంకాకుండా, ఆ "అంకుర్"ను డైరెక్టు చేసిన వ్యక్తి దర్శకత్వంలో తెలుగు చిత్రం తీస్తే ఇంకా బాగుంటుందన్పించింది మాకు. అంతే. ఆ ఆలోచన రాగానే బెనగల్‌గార్ని కల్సుకోవడం, మా అదృష్టంకొద్దీ వారు అంగీకరించడం జరిగాయి. జయరాం చేపట్టిన యీ కార్యక్రమం దిగ్విజయం కావాలని ఆశిద్దాం.

'అత్త పోరు'లో వెన్నెరాడై నిర్మల





బంగారక్క'లో మురళీమోహన్, శ్రీదేవి



సినిమా

నారాయణ విజయం

ఇదేదో చిత్రం పేరనుకునేరు సుమండీ ఈ మకుటం ఒక వర్ధమాన నటుడ్ని వుద్దేశించి వ్రాయడం జరిగింది. ఆ నటుడి పేరు నారాయణరావు. "ప్రేమాయణం"లో స్నేహత్రయంలో ఒకడిగా, "అంతులేని కథ"లో వికటకవిగా నటించి, ఆడియన్స్ ఆశీర్వాదాన్ని అందుకున్నాడు ఈ నారాయణరావు. మద్రాస్ ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందిన నారాయణరావు చాలా ట్రిమ్‌గా, టాలెంట్ వున్న యువకుడిగా కొందరి నిర్మాతల దృష్టి నాకర్షించాడు. కౌముదీ అధినేత మల్లెమాల తన "ముత్యాల పల్లకి" రంగుల చిత్రంలో నారాయణరావును హీరోగా ఎన్నుకున్నారు. ఈ చిత్రంలో నారాయణరావుకు జతగా జయసుధ



'సీతా వనవాసం'లో విజయలలిత

నటిస్తుంది. చిత్రం పూర్తి కావచ్చింది కూడా. లక్ష్మీదీపక్ దర్శకత్వంలో తయారయ్యే "ఏడడుగుల అనుబంధం" చిత్రంలో నారాయణరావు కథానాయకుడు. ఇందులో అతనికి జంటగా జయసుధ, జయలక్ష్మి నటిస్తున్నారు. పి. ఏ. పి. అధినేత నటసామ్రాట్, వాణిశ్రీలతో నిర్మించే వర్ణచిత్రంలో ఓ కీలకమైన పాత్రను నారాయణరావు పోషిస్తున్నాడు. "ఒకనాటి కథ" చిత్ర నాయకుడు కూడా నారాయణరావే. ఇందులో అతని సరసన రోజారమణి నటిస్తూంది. "అంతులేని కథ" అఖండ విజయం ఆ చిత్రంలో వికటకవిగా నటించిన నారాయణరావుకు క్రొత్త జీవితాన్ని ప్రసాదించిందని చెప్పడానికి ఈ కలం సంశయించడంలేదు.

నేటి తరం యువ నటుల్లో నారాయణరావు మున్ముందు ప్రగతిని సాధించగలడనే నమ్మకం ఇక్కడ చాలామందికుంది. కొందరి నిర్మాతల చూపు కూడా నారాయణరావు వైపు మొగ్గుతున్న సూచనలు కన్పడుతున్నాయి.

'శృంగార లీల'లో జయసుధ, కమల్‌హాసన్


సింథాల్
దుర్గంధాన్ని నిర్మూలించి తాజాదనం గల్గించే సబ్బు.
CINTHOL
Godrej
CINTHOL
DEODORANT AND COMPLEXION SOAP
చమట వలన గలిగే శరీర దుర్గంధాన్నుండి శక్తివంతంగా కాపాడుతోంది.
ఏ సబ్బు పూర్తిగా వుంచనంత తాజాగా మిమ్ములను వుంచుతుంది.
సౌందర్య రక్షణకై చర్మ రోగ నిపుణులచే సిఫారసు చేయబడింది.
ప్రత్యేక సదుపాయం!
సింథాల్ పై 30 పై. తగ్గింపు
స్టాకు వున్నంతవరకే పరిమితం గాన త్వరపడండి.

సినిమా



'దేవుడే గెలిచాడు'లో విజయనిర్మల, జగ్గయ్య

కొత్త అమ్మాయి కావాలి

"తీర్పు" వంటి ప్రయోజనాత్మక చిత్రాన్ని అందించిన విశ్వేశ్వరరావుగారు "మార్పు" వంటి ఉత్తమశ్రేణి చిత్రాన్ని నిర్మించేందుకు నిర్ణయించారు.

"మార్పు" చిత్రం ఎప్పుడు ప్రారంభమవుతుందండీ అని అడిగాను. "జనవరి నుంచి" అని చెప్పి, కథానాయిక వేషానికి కొత్త అమ్మాయి కావాలి అన్నారాయన. "హీరోయిన్ సెలక్షన్ కాగానే, షూటింగు ప్రారంభం" అని చెప్పారు విశ్వేశ్వరరావు.

అమెరికా ఆనందం

గుణవంతుడు, వ్యాపారదక్షత తెలిసినవాడు, మార్పును కోరే సంచలన నిర్మాత అగు విశ్వేశ్వరరావు గారు "అమెరికా"లో వున్న అన్నినాళ్లు, ఆనందాన్ని, అక్కడి ప్రజల స్నేహశీలాన్ని అనుభవించారు.

మన ఆంధ్రుడు అమెరికాలో అందరినీ ఆకర్షించగలిగారంటే, విశ్వేశ్వరరావుగారు యెంతటి గుణశీలుడై యుండాలి ?

"రష్యా ... అమెరికా" దేశాలను పర్యటించి వచ్చిన విశ్వశాంతి అధినేత చలనచిత్ర పరిశ్రమకు సంబంధించిన ఎన్నో విషయాలను పరిశీలించి వచ్చారు.

తెలుగు చిత్రాలను విదేశాల్లో ప్రదర్శన యోగ్యం చేసే ప్రయత్నాన్నికూడా చర్చించివచ్చారు.

తెలుగు చిత్రాల స్థాయిని, తెలుగు చిత్రాల కథాబలాన్ని "తీర్పు" చిత్రం ద్వారా పెంచగలిగిన విశ్వేశ్వరరావు "మార్పు"తో మరింత ఉత్సాహాన్ని అనుభవించగలడు.



'సావాసగాళ్లు'లో ప్రభ, గిరిబాబు

రాఘవేంద్రుని చిత్రాలు

"జ్యోతి" చిత్రం ఆర్థికంగా అనుకున్నంత ఆర్జించలేకపోయినా, దర్శకుడు రాఘవేంద్రరావుకు ఎనలేని పేరును తెచ్చిపెట్టింది.

"జ్యోతి" ద్వారా ఖ్యాతిని బడసిన రాఘవేంద్ర రావు దురాశాపరుడు కాని కారణంగా, వెతుక్కుంటూ వచ్చిన చిత్రాలను వదిలేశాడు.

తక్కువ చిత్రాలను చేసి, ఎక్కువ కాలం వుండాలనుకుంటున్న రాఘవేంద్రరావును అభినందించాలి.

మారుతీ ప్రొడక్షన్స్‌వారి "రాజా" వర్ణచిత్రం నవంబరులో వస్తుంది. దుక్కిపాటి మధుసూదన రావుగారి "ప్రేమలేఖలు", క్రాంతికుమార్‌గారి "కల్పన", సత్యచిత్రవారి సినిమాస్కోప్ చిత్రం కొత్త సంవత్సరంలో వస్తాయి. గోపీకృష్ణ క్రియేషన్స్‌వారి కొత్త చిత్రం జూన్‌లో ప్రారంభమవుతుంది.

ఇప్పుడున్న దర్శక శ్రేష్ఠుల్లో రాఘవేంద్రరావు ఒకరన్నది యీ విలేఖరి అభిప్రాయం.

ఇంద్ర ధ ను స్సు

ఇది ఉదయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ నిర్మిస్తున్న వర్ణ చిత్రానికి పెట్టిన పేరు. టి. సుబ్బానాయుడు, నన్నపనేని సుధాకర్, కె. బాపయ్య దర్శకత్వంలో తెర కెక్కిస్తున్న ఈ చిత్రం షూటింగ్ అక్టోబర్ 25 వ తేదీ వాహిని స్టుడియోలో ప్రారంభమైంది. పద్మశ్రీ శివాజీగణేశన్ క్లాప్, శ్రీ నన్నపనేని వెంకట్రావు (అన్నపూర్ణ కోపరేటివ్ షుగర్ మిల్స్ ప్రెసిడెంట్, తెనాలి) కెమెరా స్విచ్ ఆన్‌లతో ఆరంభమైన ఈ మొదటి షెడ్యూల్ నవంబర్ 2 వరకూ జరిగింది.

ఊర్వశి శారద, కాంచన, హీరో కృష్ణ, గుమ్మడి, ప్రభాకరరెడ్డి, శ్రీధర్, కాకరాల, జయభాస్కర్, జయమాలిని, శరత్‌బాబు, ఫణి, పుష్పకుమారి, నాగేష్, సారథి ప్రధాన పాత్రలను పోషిస్తున్న ఈ చిత్రానికి మోదుకూరి జాన్సన్ కలం, మహదేవన్ స్వరం, పి. భాస్కర్ ఛాయా గ్రహణం, నరసింహారావు కూర్పు, రామలింగేశ్వరరావు శిల్పం, శీతంగి మస్తాన్‌రావు సహకార దర్శకత్వం సాంకేతిక బలాలుగా సమకూరాయి.




'ముత్యాల పల్లకి'లో రోజారమణి

హీరో కృష్ణ నటించిన "చీకటి వెలుగులు", "మన వూరి కథ" చిత్రాలు లోగడ లక్ష్మి ఫిలింస్ ద్వారా విడుదలయ్యాయి. ఇప్పుడు కృష్ణ హీరోగా నటిస్తున్న ఉదయలక్ష్మివారి "ఇంద్రధనుస్సు" చిత్రానికి లక్ష్మి ఫిలింస్ పంపిణీదారులు కావడం ముదావహం.

— శ్రీనివాస్

నాకు తెలుసుగా గ్లైకోడిన్ నమ్మకమైనదని-

ఆయన దగ్గుకు ఇట్టే ఉపశమనాన్ని కలిగిస్తుందని...



భారతదేశంలో దగ్గులను నివారించే యితర మందులకన్న, గ్లైకోడిన్ ఎందరికో దగ్గునుండి ఉపశమనాన్ని కలిగించింది. అందుకే ఇది ప్రథమశ్రేణికి చెందినది.



ఇది దగ్గు బాధించే అన్ని భాగాలలోనూ త్వరగా పనిచేసి త్వరితమైన, ఖచ్చితమైన ఉపశమనాన్ని యిస్తుంది.

- గొంతు మంటను తగ్గిస్తుంది.
- కఫమును తొలగించి జలుబు వల్ల వచ్చే దగ్గుల నుండి ఉపశమనాన్ని యిస్తుంది.
- సుఖ నిద్రను కలిగించి, ఛాతీలో కండరాల బిగువును తగ్గించి, సులభంగా శ్వాస పీల్చేందుకు తోడ్పడుతుంది.

దగ్గు ఎలాంటిదైనాసరే—పూర్తిగా అదపులోకి తెచ్చేందుకు మంచి రుచికరమైన గ్లైకోడిన్‌పై మీరు ఆధారపడవచ్చు.

Alembic

గ్లైకోడిన్—దగ్గులను కొట్టిపడవేయు భారతదేశపు ఛాంపియన్—
విశ్వసనీయమైన మందులను తయారుచేసే అలెంబిక్ సంస్థ ఉత్పాదన.

everest/520/ACW-tl



అంచనా

రెంటాల హనుమత్ ప్రసాద్

రైలు కదిలింది. అట్లా కదలటం నేను కూర్చున్న పెట్టెలోనికి ఓ ఇద్దరు అమ్మాయిలు రావటం ఒకే సారి జరిగాయి. నా ఎదురు బెంచి ఖాళీగానే వున్నది. అందులో ఒకమ్మాయి బాగా పొడుగ్గా ఎఱ్ఱగా వుండి చూడంగానే ఇట్టే ఆకర్షించగలుగుతున్నది. రెండో అమ్మాయి కొద్దిగా పొట్టిగా వుండి మొదటి అమ్మాయి కంటె ఓ పిసరు ఛాయ తక్కువగా నున్నది.

ఇద్దరూ సీతాకోక చిలుకల్లా అందంగా మెరిసి పోతున్నారు. సుమారుగా ఇద్దరికీ ఒకే వయస్సు వుంటుందనుకున్నాను. వాళ్ళిద్దరు నా ఎదురుగా వున్న బెంచి మీద కూర్చున్నారు.

రైలుబండి బాగా స్పీడ్ అందుకుంది. వాళ్ళిద్దరు నా వంక ఓ మారు చూశారు. వాళ్ళనే చూస్తున్న నేను నా చూపుల్ని మరల్చుకుని కిటికీలో కుండా పచ్చని పొలాలను, విడిపోతూ కలుసుకుంటున్న టెలిగ్రాఫ్ తీగలను చూస్తూ వుండిపోయాను.

"ఇంకొక్క ఫైవ్ మినిట్సు నీవు లేటుగా వచ్చినట్లయితే బండి మిస్ అయ్యేది." వాళ్ళల్లో ఒక అమ్మాయి అన్నది రెండో అమ్మాయితో.

"సారీ సుజా! నేను హాస్టల్ నుండి తొందరగానే] బయలుదేరాను. కానీ ఈ నవల ఎక్కడా దొరకలేదు. దీనికోసం నాలుగైదు షాపులు గాలించవలసివచ్చింది." చేతిలో వున్న నవలను ఓ మారు చూసుకుంటూ అన్నది పొడుగుపాటి అమ్మాయి.

అందులో ఒకమ్మాయి పేరు సుజాత అని తెలిసింది. ఏమీ తోచకపోవటంతో వాళ్ళ సంభాషణ వినటం మొదలుపెట్టాను.

"ప్చ్! నీకా నవలల పిచ్చి వదలదు. ఎన్నిసార్లు చెప్పినా వినవు. తీరా బండి కదిలేటప్పుడుగాని నీవు రావు. ఈ బండి మిస్ అయినట్లయితే మళ్లీ ఎప్పటికోగాని బండి లేదు. అప్పటిదాకా స్టేషన్‌లో వెయిట్ చేస్తూ కూర్చోవలసి వచ్చేది." చిరుకోపంగా అన్నది సుజాత.

"అబ్బ పోనిద్దూ! వచ్చేనుగా. ఒకవేళ బండి పోయినట్లయితే ఈ నవల వల్ల మనకు టైమ్ పాస్ అయ్యేది." చేతిలో వున్న నవల పేజీలను త్రిప్పుతూ అన్నది పొడుగుపాటి అమ్మాయి.

"నవల పేరేమిటి?" అడిగింది సుజాత.

"వలపు కోసం" జవాబిచ్చింది.

"రచయిత పేరు"

"రజనీకాంత్" ఉత్సాహంగా చెప్పింది పొడుగ్గా వున్న అమ్మాయి.

"అలా చెప్పు! నీ ఫేవరెట్ రైటర్ అన్న మాట. ఇంకా ఎవరో అనుకున్నాను." నవ్వుతూ అన్నది సుజాత.

"ఇంకో రైటర్ పుస్తకమైతే నాలుగు కొట్లు తిరిగి పుస్తకాన్ని సంపాదించాలా. రజనీకాంత్ నవ కాబట్టే నాలుగు కొట్లు తిరగవలసివచ్చింది' పొడుగుపాటి అమ్మాయి అన్నది గర్వంగా.

"హు! నీ పిచ్చి నీది" నవ్వింది సుజాత.

"నీకు ఎగతాళిగా వున్నట్లున్నది. నీవెప్పుడన్నా రజనీకాంత్ నవలలు చదివి వుంటేగా. అసలింత వరకు ఏ నవలైనా చదివి ఏడిస్తేగా" కోపంగ అన్నది పొడుగుపాటి అమ్మాయి.

పొడుగుపాటి అమ్మాయి ఉడుకుమోత్తనానికి నాకు నవ్వు వచ్చింది. రెండో అమ్మాయి పేరు సుజాత అని తెలిసిందిగాని మొదటి అమ్మాయి పేరు ఇంకా నాకు తెలియలేదు.

"ఏం? అంత బాగుంటాయా అతని నవలలు" నవ్వుతూ అన్నది సుజాత.

"అమోఘంగా రాస్తాడు. కావాలంటే ఈ నవల చదివిచూడు నీకే తెలుస్తుంది. అబ్బ! అతను ఎలారాస్తాడో నీకెలా చెబితే తెలుస్తుంది..." ఆ అమ్మాయి తబ్బిబ్బవుతున్నది తను చెప్పదలుచుకున్నది ఎలా చెప్పాలో తెలియక.

పొడుగుపాటి అమ్మాయి మాటలకు నవ్వుకున్నాము.

"సార్! అగ్గిపెట్టె వుంటే ఓసారిలా ఇస్తారా!" ప్రక్కన కూర్చున్న అతను నన్ను అడిగాడు.

రుచికరమైన, పుష్టికరమైన బ్రిటానియా గ్లాక్సో బిస్కట్లు



పెరిగే పాపాయిలకు రుచివంతమైన తోడు

బ్రిటానియా గ్లాక్సో బిస్కట్లు మరీ అంత ప్రత్యేకమైన రుచి గలిగి ఉండటానికి ఏమిటి కారణం ? వాటిలో గల సమృద్ధినిచ్చే, సంపూర్ణమైన పుష్టినిచ్చే లక్షణాలే. పిల్లలకు యివి యిష్టం, పెరుగుతారు ఎంతో బాగా వాటితో. బ్రిటానియా గ్లాక్సో బిస్కట్లు ఎదిగే మీ పిల్లలకు ఎంతో మంచివి.

బ్రిటానియా

బిస్కట్లు అత్యుత్తమమైనవి

లింటాస్-BBC.GLX-6-140 TL

నాకు సిగరెట్లు తాగే అలవాటుంది. జేబులో వున్న అగ్గిపెట్టె అతనికి ఇచ్చాను. సిగరెట్ వెలిగించుకుని అగ్గిపెట్టె తిరిగి ఇస్తూ "థాంక్స్" అన్నాడు.

'నోమెన్షన్' చెప్పి అతనివంక ఓమారు చూశాను.

అతను నేను కూర్చున్న బెంచిమీద అటు చివరగా కూర్చున్నాడు. నేను కిటికీ ప్రక్కన కూర్చున్నాను. మా ఇద్దరి మధ్య ఎవ్వరూ లేరు. అతను నల్లగా వున్నాడు. పువ్వేసిపోయిన కన్ను కొట్టవచ్చినట్లు కనబడుతున్నది. స్ఫోటకం మచ్చలతో ముఖమంతా నిండివున్నది. గుడ్డలు కొద్దిగా నలిగినట్లు వున్నాయి. అతనికి ఓ ముప్ఫయ్ ఏళ్ళు వుండవచ్చు.

"రజనీకాంత్ !" పేరు మాత్రం చాలా బాగానే వుంది" అన్నది సుజాత.

"పేరే కాదు మనిషి కూడా అందగాడై వుంటాడు."

"ఎలా చెప్పగలవు ?" ఆశ్చర్యంగా అన్నది సుజాత.

"నేను ఊహిస్తున్నాను. నా ఊహ తప్పు కాదు. అతని వర్ణనలు చాలా గొప్పగా వుంటాయి. అందాన్ని ఆరాధించే వ్యక్తి అయివుండాలి. అతని నవలలో ఆ ఆరాధన బాగా కన్పడుతుంది. అందువలన అతను అందగాడై వుంటాడని గట్టిగా చెప్పగలుగుతున్నాను."

"ఏం అందగాడే అందాన్ని ఆరాధించే వ్యక్తా. అందవికారయి వుంటే అతను అందాన్ని కోరడా? ఇష్టపడడా?" నవ్వుతూ అన్నది సుజాత.

"లేదు ! అతను అందగాడని నిస్సందేహంగా చెప్పగలను. అతడు తన కథలలోని పాత్రలను ఎంత అందంగా వర్ణించి ఎంత బాగా చిత్రీకరిస్తాడో నీకు తెలియదు" కోపంగా అన్నది పాడుగుపాటి అమ్మాయి.

"పోనీ నాకు తెలియదులే! నీవన్నట్టు అందగాడై వుంటాడు. కాదనను. ఇంత గొప్పగా రాస్తున్నాడంటే అతను ఎంతో అనుభవమున్నవాడై వుంటాడు. బహుశా అతను చాలా ఏళ్ళు పైబడి వున్న వ్యక్తి అయివుంటాడు. కనీసం అతనికి

అంచనా

ఓ యాభై ఏళ్ళు వుంటాయేమో" పొడుగుపాటి అమ్మాయిని కవ్విస్తున్నట్లుగా అన్నది రెండో అమ్మాయి ఐన సుజాత.

"ఛ నోర్ముయ్! ఎగతాళిగా వుందా" కోపంగా అన్నది పొడుగుపాటి అమ్మాయి.

ఆ అమ్మాయి ఉడుకుమోత్తనానికి నాకు నవ్వు వచ్చింది. పెద్దగానే నవ్వాను. వాళ్ళిద్దరూ నావంక చూశారు. వాళ్ళతో ఏదో ఒకటి మాట్లాడుదామనిపించింది.

నాకు ఎదురుగా కూర్చుని వున్న అమ్మాయి పేరు తెలుసుకుందామనిపించింది.

"నీ పేరేంటమ్మా" అడిగాను.

ఆ అమ్మాయి నా వంక అదోలా చూసింది. ఆ తరువాత ఏమనుకున్నదో ఏమో "నీరజ" అని చెప్పింది.

"ఏదమ్మా! ఆ పుస్తకం ఓసారి ఇటివ్వు చూసి ఇస్తాను" అడిగాను నేను ఆ అమ్మాయిని.

చేతిలో వున్న పుస్తకాన్ని నాకు ఇచ్చింది.

"ఇతను బాగా రాస్తాడా ?" అడిగాను.

"చాలా గొప్పగా రాస్తాడు."

"చూడండి బాబాయిగారూ! చాలాసేపటి నుండి దీని మాటలు వింటూనే వున్నారుగా! ఆ రచయిత ముసలివాడై ఎందుకు వుండకూడదూ ?" సుజాత నాతో అన్నది.

ఆ అమ్మాయి కలుపుగోలుతనానికి మెచ్చుకున్నాను.

"ఎందుకు వుండకూడదమ్మా! అయివుండవచ్చు" ఆ అమ్మాయి మాటలతో నేను ఏకీభవించాను.

నేను సుజాత మాటలతో ఏకీభవించటంతో నీరజ ఉడుకుమోత్తనంగా అన్నది.

"నేను మాత్రం ఛస్తే ఒప్పుకోను. అతను అందగాడై వుంటాడు. ముసలివాడు మాత్రం అయివుండడు."

"నీవు ఎలా అనుకుంటున్నావమ్మా? ఒక వ్యక్తి గురించి అంత అభిమానం పెంచుకోవటం మంచిది కాదు. ఆ వ్యక్తి నీవు ఊహించినదానికి భిన్నంగా వున్నట్లయితే ఆ తరువాత నీవు చాలా బాధపడతావు. అందుకని మరీ అంతగా మనం ఆలోచించటం మంచిది కాదు అని నా అభిప్రాయం. ఏమంటావ్" నవ్వుతూ అన్నాను.

ఆ అమ్మాయి ఏమీ మాట్లాడలేదు. నావంక ఓసారి కోపంగా చూసి వూరుకున్నది.

"మీరు చెప్పింది కరెక్టుసార్" నా ప్రక్కన కూర్చున్న అతను నవ్వుతూ అన్నాడు. అతను నవ్వేటప్పుడు ఒక పన్ను బైటకు పొడుచుకువచ్చింది.

నా మాటలకు అతను ఏకీభవించడంతో నీరజ అతనివంక కూడా కోపంగా చూస్తూ అన్నది.

"అతను అందంగా వుండకపోతేపోయేడు కాని మీలామాత్రం వుండడని ఖండితంగా చెప్పగలను."

ఆ అమ్మాయి మాటలకు చివుక్కుమన్నది నా మనస్సు. ఆమె మాటల్లో బాగా హేళన తొంగి చూసింది. పాపం అందుకు తగ్గట్టుగనే అతని రూపం కూడా అలాగే వున్నది.

అతని ముఖం చిన్నబోలేదు ఆమె మాటలకు.

"ఏమో మీరన్నట్లు ఎందుకు కాకూడదు" నవ్వుతూ అన్నాడతను.

అతని మాటలకు ఆమె బాగా బాధపడ్డట్లు కనిపించింది. ఇంతలో స్టేషన్ రావటంతో నేనేదో అనబోతూ విరమించుకున్నాను.

అతను ఆ స్టేషన్‌లో దిగాలట్లున్నది. లేస్తూ అన్నాడు. ఆ అమ్మాయితో "చూడండి మిస్! మీరు చాలా పొరబడ్డారు. ఒక రచయిత రాతలను బట్టి అతని రూపాన్ని అంచనా వెయ్యకూడదు. మరి నేను అందగాణ్ణి కాదుగా" చిన్నగా నవ్వాడు అతను.

"అంటే" ఆశ్చర్యంగా అన్నది ఆ అమ్మాయి.

అతని మాటలకు నేను, నాతోపాటు సుజాత ఆశ్చర్యంగా అతన్నే చూస్తూ వుండిపోయాము.

ప్రక్కనే వున్న సూట్‌కేసు తీసుకుంటూ "నేనే ఆ రజనీకాంత్‌ని" అంటూ దిగిపోయాడు.

నాతోపాటు ఆ ఇద్దరు అమ్మాయిలు కూడా నోళ్ళు తెరచి వెళుతున్న అతన్నే చూస్తూ వుండిపోయాము.

ఒక మనిషివి


ఈ శతాబ్ది
చరిత్ర వనితకు
నువ్వు
నుదుటి బొట్టు.

విన్నుగన్న
సరస్వతి
నీ పోషణలో
బ్రతికింది
బట్టగట్టింది.

ఒక మనిషి
ఒక జీవితంలో
పొందలేని
వందలెన్నో
పొందిన నువ్వు
ఒక మనిషివి

నీ ఊపిరి
పీల్చిన
ఈ దేశం
నిన్నటికంటే
ప్రాణవంతం.

—డా. కొలకలూరి ఇనాక్



హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

శ్రీ వి. లక్ష్మీకాంతరావు :

ప్రాథమిక విద్యలో మార్పులు రావాలి. పాత పద్ధతి—పెద్దబాలశిక్షతో ప్రారంభించడం మంచిది. ప్రాథమిక విద్యా బోధనకు వయసుమళ్లిన మహిళలైతే మంచిది. వారు ఓర్పుతో చదువు చెబుతారు. మాతృ భాషలో మంచి ఫౌండేషన్ పడాలి. దానిమీద ఎంత పెద్ద విజ్ఞాన భవనాన్నయినా కట్టవచ్చు. ధర్మ బోధకు చిన్న తరగతులనుంచే ప్రత్యేకస్థానం ఉండాలి. ఇది మంచి, ఇది చెడు అని చెవిలో ఇల్లు కట్టుకుని పోరాడితేనేగాని పిల్లలు ధర్మపథంలో నడవరు— అని అంటారు. ఒక తరానికి పైగా ప్రాథమిక పాఠశాలోపాధ్యాయులుగా గడితేరిన శ్రీ వి. లక్ష్మీకాంతరావు. ప్రాథమిక విద్యాబోధనకు, సంఘసేవకు అంకితమయిన వ్యక్తి శ్రీ రావు. బేసిక్ ట్రెయినింగ్ పొందారు. వయోజన విద్యా ప్రచారానికి పూనుకుని 1952 లోనే మొదటి బుక్కును తయారు చేసి గాడిచెర్ల శ్రీహరి సర్వోత్తమరావు వంటి వారి వద్ద యోగ్యతా పత్రాలు పొందారు. వార్ధాలోని సేవాగ్రామ్‌లో శిక్షణ పొందారు. క్విట్ ఇండియా ఉద్యమంలో కారాగారవాసమూ అనుభవించారు. స్వాతంత్ర్య యోధుడుగా తామ్రపత్రం, ఉపకార వేతనం స్వీకరించారు. పగలు పాఠశాలలో కొలువు. కొలువు తరువాత రాత్రి ప్రొద్దుపోయేవరకు వయోజనుల కోసం రాత్రి పాఠశాల నిర్వహణ, చరఖా సంఘాల స్థాపన, బాలానంద సంఘాల ఏర్పాటు, సేవాసదన్, తదనుబంధంగా మహిళామండలి ఇది దినచర్య. అబ్బ! మూర్తీభవించిన సేవా సహన సౌశీల్యాలు లక్ష్మీకాంతరావు. సమాజ మహాస్తంభాలయిన ఉపాధ్యాయులలో అగ్రగణ్యుడయిన ఈయన ప్రస్తుతం గౌలిపురా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలోపాధ్యాయులు. మొన్నటి నవంబరు 13కు 51 సంవత్సరాలు నిండిన శ్రీ రావు ప్రయోజన నిరపేక్షంగా, నిరంతరం తమ కర్తవ్య నిర్వహణతోపాటు సంఘ సేవ చేస్తూనే ఉండనీ, సంఘం లాభం పొందుతూనే వుండనీ, ప్రజాసేవ పద్ధతీ, పరమావధి అవే.

విశ్వనాథ పేర పీఠాలు :

కళాభవన్‌లో అక్టోబర్ 31 న జరిగిన విశ్వనాథ స్మారక సంఘం సభలో విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు ప్రసంగిస్తూ రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాలలో విశ్వనాథ సత్యనారాయణ పేర సాహిత్య పీఠాలు నెలకొల్పదలచామన్నారు. పింగళ సంవత్సరం శ్రీరామనవమికి విశ్వనాథపై విశేష సంచిక వెలువడుతుందని అన్నారు. అధ్యక్షత వహించిన స్మారక సంఘాధ్యక్షుడు శ్రీ పి. వి. నరసింహారావు తమ ప్రసంగంలో విశ్వనాథ జాతీయకవిఅని, వంద సంవత్సరాల వరకు పరిశోధన చేయదగినంత సాహిత్యాన్ని వివిధ ప్రక్రియలలో ఆయన సృష్టించారని, ఆయన రచనలను ఇతర భాషలలోకి అనువదించవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంలో జరిగిన అనేక భాషా కవిసమ్మేళనంలో 25 మంది కవులు పాల్గొన్నారు. శ్రీయుతులు కమల్ ప్రసాద్ కమల్ (ఉర్దూ), కప్పగంతుల లక్ష్మణశాస్త్రి (సంస్కృతం), డాక్టర్ శ్రీరామ్ శర్మ (హిందీ), ఎల్. డి. కుల్కర్ణి (మరాటీ), ఎం. ఎస్. మహాంతయ్య (కన్నడం), ఎం. ఎస్. కొటీశ్వరన్ (తమిళం), ఎల్. బి. భట్, (గుజరాతీ,) ఎస్. సి. సిన్హా (బెంగాల్), ఇ.ఎస్. పురుషోత్తమన్ (ఆంగ్లం) మాధవన్ (మలయాళం), శరభాచార్యులు (సంస్కృతం), గుంటూరు శేషేంద్రశర్మ మొదలైనవారు తెలుగులోను విశ్వనాథకు కవితాంజలి సమర్పించారు. శ్రీ డాక్టర్ దాశరథి, శ్రీ వానమామలై వరదాచార్యులు రాలేదు.

ముస్లిం విద్యా మహాసభ :

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అహమ్మద్ అక్టోబర్ 30 న కింగ్‌కోటిలో, అఖిలభారత ముస్లిం విద్యామహాసభ 6 వ సమావేశం ప్రారంభిస్తూ, స్త్రీ పురుషుల విద్యకు ఇస్లాం ఎంతో ప్రాధాన్యమిచ్చినా, ముస్లిలు విద్యారంగంలో వెనుకబడి వున్నారన్నారు. సమావేశానికి దేశం నలుమూలలనుండి ప్రతినిధులు, విదేశ పరిశీలకులు వచ్చారు. సమావేశానికి డాక్టర్ సి. కె. అబ్దుల్ గఫూర్ అధ్యక్షత వహించారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు మంత్రి శ్రీ ఆసిఫ్ పాషా స్వాగతం చెప్పారు. ప్రత్యేక సంచికను గవర్నర్ శ్రీ భండారే ఆవిష్కరించారు. మత భాషల్ప సంఖ్యాకులకు రాజ్యాంగంలో ప్రత్యేక రక్షణలున్నాయని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అన్నారు. ప్రత్యేక ప్రదర్శనాన్ని విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు ప్రారంభించారు. మహాసభ మూడురోజులపాటు జరిగింది. రాష్ట్రపతి అక్టోబర్ 30 వ తేదీన జూబ్లీ హాలులో జాతీయ సమైక్యం 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం గోష్టిని ప్రారంభించారు.

రాష్ట్రపతి 29 న ఇక్కడికి రాగానే, సాయంకాలం లాల్ బహదూర్ స్టేడియంలో ఏర్పాటయిన ఆసియా బాడ్మింటన్ పోటీలకు ప్రారంభోత్సవం చేశారు. శ్రీమతి ఆబిదా అహమద్ ముస్లిం విద్యా మహాసభ మహిళా విభాగాన్ని ప్రారంభిస్తూ వర్ధమాన దేశాల వ్యవస్థలో ముఖాభివృద్ధికి మహిళల పాత్ర అతి ముఖ్యమన్నారు. 31న శ్రీమతి అబిదాను దక్షిణమధ్యరైల్వే మహిళా సంఘం సన్మానించింది. రాష్ట్రపతి దంపతులు, నవంబర్ 1 వ తేదీన ఢిల్లీ వెళ్లారు.

ఉపశ్రుతి:

"గురువుగారూ, నమస్కారం. శిష్య పరమాణువును" అని వినయ విశ్వామిత్ర మస్తకుడయ్యారు ఒకరు డాక్టర్ బాదరాజు రాధాకృష్ణను చూచి, "నాయనా దూరంగా వుండు పరమాణువు పేలుతుంది" అని చలోక్తి విసిరారు. డాక్టర్ రాధాకృష్ణ, నిజమే. శిష్యాదిచ్ఛేత్ పరాజయం అన్నారుగాని, పరాం స్ఫురించలేదుగదా అనుకున్నాను.

ఇంటింటి చిట్కాలు
మచ్చ పడకుండా...


కావలసిన వస్తువులు : తేనె మైనము-1 తులము, మంచినూనె రెండు తులములు, సెంటు ఐదారు చుక్కలు, కావాలనుకున్న వారికి రంగు కొద్దిగా.

స్టీలు గిన్నెలో మైనంపోసి సన్న సెగన కరగనివ్వాలి. కరిగిన మైనంలో మంచినూనె పోసి కలియతిప్పుకుని దించి చల్లార్చాలి. గోరు వెచ్చగావున్న మైనము నూనెల మిశ్రమంలో సెంటు, రంగు కలుపుకుని ఏదైనా సీసాలో పోసుకోవాలి. ఈ మైనం ముందుగా పెట్టుకుని ఆ తరువాత కుంకుమ పెట్టుకుంటే ముఖంపై ఎటువంటి మచ్చా పడదు.

" కళాయి "

బజార్లో కళాయి తగరం అంటే యిస్తారు. అది కొనుక్కొని యిండ్లలోనే మనం చిన్న చిన్న గిన్నెలకు కళాయి పోసుకోవచ్చును. కళాయి వేసుకోవాలనుకున్న గిన్నెను పొయ్యిమీద పెట్టి అందులో కళాయి తగరము వేసి కరగనివ్వాలి. తగరము కరిగిన తర్వాత ఏదైనా తెల్ల బట్టను తీసుకుని కరిగిన కళాయి గిన్నె లోపలి భాగమంతా అంటేట్లుగా పూయాలి. రంగుబట్ట వాడితే గిన్నెకు రంగు అంటే ప్రమాదం వుంటుంది. కనుక తెల్లని బట్ట వాడటం మంచిది. గిన్నె పైజునిబట్టి కళాయి తగరం ఉపయోగించాలి.

— సీతా లక్కరాజ్.



పులిబొమ్మ

వెలిచేటి వీరభద్రరావు



ఎర్రటి అరుణబింబం పడమటి దిక్కున క్రుంగుతూంది. అలా క్రుంగుతున్న సూర్యబింబం అంటే ఎంతో యిష్టం బాపిరాజుకి. ఆ తరువాత వచ్చే చిక్కని చీకటి అంటే మరింత యిష్టం. ఆ చీకటి అతడి బ్రతుకులో వెన్నెలై వెలసేని అమర సుఖాల్ని ప్రసాదించింది. నడివయసు దాటినా, మృదుత్వం కోల్పోని అతడి శరీరాకృతి ఈ రోజుకీ నాజూకైన నవయవ్వనవతులను సైతం సమ్మోహన పరుస్తూంటుంది.

బాపిరాజు సుఖ భోగి. దానికోసం అతడేమీ కష్టపడడు. అతడికి చెమట పట్టగా ఆ పల్లెటూళ్ళో ఎవరూ చూళ్ళేదు. అలాగని ఆ వూళ్ళో ఓరకం పడుచు పిల్లలలో పందెం వేయలేం. ఎందుచేతనంటే అది వేరే విషయం కాబట్టి.

సాయంత్రం నాలుగయ్యేవేళకు సిల్కులాల్చీ, పొన్నూరు ఖద్దరు పంచెతో ఆరడుగుల అందమైన విగ్రహం రాజవీధిలోంచి పొలం వైపు పోతుంటే గుడిసెల్లోంచి, పెంకుటిళ్ళలోంచి మేడమిద్దెల మీదనుంచి గాజులసవ్వడి, ముసిముసి నవ్వులూ వినిపిస్తాయ్. మధ్య మధ్యన 'అడుగో మలుపు తిరిగిపోతున్నాడు బాపిరాజు' అనే సన్నటి గుసగుసలూ వినిపిస్తాయి.

అసలతడి జాతకమే అంత!!

అతడు అనుకొన్నది అనుకొన్నట్లుగానే జరిగిపోతోంది. అందుక్కారణం అతడప్పుడప్పుడు తెలివైన పనులు చేస్తుండటమే. అవసరంలో వున్నవాళ్ళకు వడ్డీకి అప్పులివ్వడం, పట్నంలో కొన్ని వ్యాపారాలకు డబ్బు సాయం చేసి అంతకు రెట్టింపు ప్రతిఫలాన్ని పొందడం ఆ తెలివైన పనుల్లో భాగాలు.

బాపిరాజు అస్తాద్రివైపు చూస్తూవుండగానే సంధ్య చీకటులు క్రమంగా చుట్టూ అలుముకోసాగాయి. పోలయ్య ఎదురుగా చేతులు కట్టుకుని నిల్చుని వున్నాడు.

ఖరీదయిన సిగరెట్ పొగ వుండి వుండి శూన్యంలో పరుచుకుంటుంటే పోలయ్య చెప్పింది పూర్తిగా విన్నాడు బాపిరాజు.

“అవును. నేను అనుకున్నదే అయింది” మెల్లగా అన్నాడు బాపిరాజు.

పోలయ్య అదోరకంగా అయిపోయాడు. తన చాతకాని తనాన్ని ఎవరన్నా ఎత్తి చూపిస్తుంటే అతడలానే అయిపోతాడు. ఏదో భయం అతడిని ఆవహించింది.

బాపిరాజు ఆలోచనలో ఒక నిముషం భయంకరంగా గడిచింది. ఎదురుగా భయపడుతూ నిలుచున్న పోలయ్యవైపు చూశాడు.


నేడే
Prestige
4 మొదటి బహుమతులు విజయ స్కూటర్స్
4 రెండవ బహుమతులు సువేగా మోపెడ్స్
8 మూడవ బహుమతులు సుమీత్ మిక్సీస్
100 కన్సొలేషన్ బహుమతులు వెస్ట్‌క్లాక్స్ అలారమ్ టైమ్‌పీసెస్
ప్రెస్టీజ్ తో—4 విజయ్ స్కూటర్లు మరియు 100కి పైగా ఇతర గొప్ప బహుమతులు
Prestige
ప్రెషర్ కుకర్ యొక్క గొప్ప బహుమతుల పోటీ
పోటీ పూర్తి వివరాలకి మరియు ప్రవేశపత్రానికి ఈ రోజునే మీ దగ్గరలోవున్న ప్రెస్టీజ్ డీలర్‌ని సంప్రదించండి.
పోటీ ఫలితాలు ముగింపు తేదీకి ఆరు వారాల లోపున ప్రకటించబడతాయి.
త్వరపడండి! మీ దగ్గరలోవున్న ప్రెస్టీజ్ డీలర్ వద్ద ప్రవేశ పత్రాలు తీసుకోండి.
15.1.1977
Prestige
PREETT
టిటి. (ప్రైవేట్) లిమిటెడ్,
బెంగుళూరు 560 016
SAA/TTP/2289 R TEL

పులి బొమ్మ

'అయితే రాజయ్య నీ చుట్టమేగా..." ఏదో తెలిసిపోయినట్టుగా అన్నాడు బాపిరాజు.

'మీరట్టాగంటారని నాకు ముందే తెల అయ్యగారూ. అందుకే యేరే ఏ మణిసివెన్ పంపించమని ముందే సెప్పినా!' ఎలాగ ధైర్యం తెచ్చుకుని అన్నాడు పోలయ్య.

'ఆఁ...ఆఁ...ఎంతయినా చుట్టమాయె!

'మీకు అంతే తెలుసు బాబగ! కా ఆడి చుట్టాన్నయ్యాను కనకనే ఆడి సంగ బాగా తెల్సు నన్నేకాదు. ఎవర్నడిగినా ఆణ్ణి గురించి చెబుతారు. ఆడు దయి దుడ బాబూ. జేట్టాదేవి నట్టింట తాండః మాడ్తావుంది. అట్టాంటోడు మనకివ్వాల్సి డబ్బెట్టాగిత్తాడయ్యా!'

'ఒరేయ్! నేనింత వ్యాపారం ఎలా చేస్తున్నాను? ఏ మనిషి దగ్గరనుండి ఏ విధంగా నా క్కావలసింది రాబట్టుకోవాలో నాకు బాగా తెలుసు. నువ్వు చూస్తూ వుండు నేన రాజయ్య దగ్గరనుండి వడ్డీతోసహా వసూలు చేస్తాను. అదీ రెండు రోజుల్లో!' చేతిలో సిగరెట్ దూరంగా విసిరేడు బాపిరాజు.

గుండెల్లో కలుక్కుమన్నట్లయి బాధగా బాపిరాజు వైపు చూస్తూ వుండిపోయాడు పోలయ్య

'సరే, నువ్వెళ్లి పని చూసుకో- ఆ... చూడూ, పులిబొమ్మమీద ఏదో బూజు చూశానిందాకా!'

బాపిరాజు మాటకు అదిరిపడి, హడావుడిగా లోపలికి వెళ్లాడు పోలయ్య.

నల్లటి విరుగుడు చావతో నిగనిగలాడుతున్న ఆ పులిబొమ్మ అంటే ఎంతో ఇష్టం బాపిరాజుకి. ఎప్పుడన్నా మనసు చికాకుగా వుంటే ఆ పులిబొమ్మ దగ్గర కాలం గడపడం అలవాటతడికి. పోలయ్య వెళ్లిన అయిదు నిముషాలకు లోనికి వెళ్లాడు బాపిరాజు నల్లగా నిగనిగలాడుతూ మెరుస్తూంది పులిబొమ్మ.

పట్నంలో ఏదో ఎక్జిబిషన్‌కి వెళ్ళి కొనుక్కొచ్చాడు దీన్ని-కొన్న కొత్తలో ఏమీ అనిపించలేదు కాని, క్రమంగా ఈ పులిబొమ్మ ప్రభావం తన వూహలమీద అద్భుతంగా పెత్తనం చేస్తుంటే, అప్పుడనిపించింది— 'ఈ పులిబొమ్మను మలిచిన శిల్పి కల్పనాశక్తి ఈ ప్రపంచంలో అన్ని శక్తులకన్నా గొప్పది అని!...'

బాపిరాజు దాని ఎదురుగా నిలుచున్నాడు పులిబొమ్మ నిగనిగలు అతడి కళ్ళలో ప్రతిఫలిస్తున్నాయి. అతడి అంతరంగం క్షణాలలో మూగవోయినట్లయింది.

అందమైన సూర్యబింబం, చీకటి గుహలలో యింకిపోయాయి.

రాజయ్యా, డబ్బూ — లిప మాత్రంలో అదృశ్యమయ్యాయి.

'దీని నడుము ఎంత బాగుంది?...'

'వరలక్ష్మి నడుస్తుంటే, సరిగ్గా నడుము దగ్గరే కులుకు విరుగుతుంది. ఎన్నిసార్లు తన గుండెలు ఝల్లుమనలేదు?...' బాపిరాజుకు యిష్టమైన ఆలోచనలు వస్తున్నాయి. పులిబొమ్మకు దగ్గరగా కూర్చున్నాడు.

అసలది పోలయ్యకు పెళ్ళాం కావడమేమిటి? ప్రపంచంలా యిదో కొత్త వింతలా తోస్తుంది.

'చదువుకుందిటు!...'పులిబొమ్మ వంటాను నిమిరాడు బాపిరాజు.

పోలయ్య జీతంగింజల కోసంవచ్చి ధాన్యపు కొట్టు దగ్గర నిలబడినప్పుడు పరీక్షగా చూసి అడిగాడు తను —

కళ్లలో బాపిరాజు బుద్ధిని మింగుతూ అంది వరలక్ష్మి 'ఆడు మంచోడు బాబుగారూ...ఎంలో నుగాళ్ళను చూశాను. కాని, పోలయ్యా నూవలా మునసడిగిన వాణ్ణి మూస్లేదు. మునువాడదానంటూ అందరూ ఈ శరీరం వైపు ఆరగా చూసినవాళ్ళే!... పోలయ్యకు నేను మనసిచ్చాను. అందుకే, కన్నోళ్ళనీ, కట్టుకున్నోడిని వదిలి పోలయ్య పంచన చేరాను.'

'అంటే, పోలయ్యలో నీది మారు సునురా?...' ప్రశ్నలు వేస్తున్నపుడే బాపిరాజు మగసిరికి నిజమైన పరీక్ష.

అవునన్నట్టుగా తలాడించి లబోరకంగా చూసింది వరలక్ష్మి. ఆ క్షణంలో వంటిమీదున్న బట్టలు లాక, ఆ నీలాకాశాన్ని వంటికి చుట్టబెట్టుకోవాలనిపించిందామెకు.

'చదువుకున్నావుట, ఎంతవరకూ?' అప్పటికి ఆమెమీద ఒక అభిప్రాయం వచ్చింది బాపిరాజుకి. వరలక్ష్మి ముగ్ధ ఇప్పుడిప్పుడే జీవితంలోని అన్ని రుచులకూ దగ్గరవుతోంది.

'ఏడోతరగతివరకూ...మా వూళ్ళో అంతే వుంది...పొరుగూరెళ్ళి చదవడానికి మాయిల్నుంచి ఒప్పుకోలేదు.' మాటల్లోనే తన తెలివి తేటలు ప్రదర్శించాలని తాపత్రయపడి, అందులో నెగ్గలేక, తన శరీరపు కులుకుల్ని ప్రదర్శించి మాత్రం పూర్తకుంది వరలక్ష్మి. ఆ కులుకులే బాపిరాజు మనసులో నాటుకుపోయాయి.

'పోలయ్యలో ఏముంది వాడి మొహం!... తను విదిల్చే నాలుగు జీతపు రాళ్ళలో వాడి బొళ్ళు బ్రతికివుంది. అయినా, వాడి కండల్లో ఏదో కొద్దిగా ఆకర్షణ వుంది. దానికే భ్రమపడి పోయింది వరలక్ష్మి.

వరలక్ష్మి చూపుల్లో ఏదో విచిత్రమైన శక్తి వుంది. వాడిగా, సూటిగా ఎదుటివారిని భయపెడుతున్నట్టుగావుంటాయా చూపులు. కాని, ఆ చూపులు వెనుక దూరంగా

వేదనాత్రయి

డా. సి. నారాయణ రెడ్డి

ఈ కళ్ళు చూస్తున్నాయి —
ఉక్కు కటెరల వెనక
ఉసూరనే కళ్ళను;
నిజానికి పట్టిన గ్రహణానికి
నిట్టూర్చే నొసళ్ళను.

ఈ చెవులు వింటున్నాయి —
లొక్కుడు వడే గడ్డిపోచల
సుక్కతిరగని మూల్గులను;
చిక్కువడే జీవలతికల
వుక్కిలించే ఏడ్పులను.

ఈ వేళ్ళు మీటుతున్నాయి —
చమ్మునిడరలో వున్న
చల్లారిపోని రాళ్ళను
తెగిన బతుకు తీగపైన
ఇగురించే స్వరాలను.

ఎక్కడో మెరుపు మెరిసినట్టుగా తనకు యిష్టమైన ఏదో భావం కనిపిస్తుంది. ఆ చిన్న ఆధారంతో ముందుకు పోగలడా?... చూడాలి.

'నాయనా, రాజా, ప్రభాకరం వుత్తరం రాసినట్టున్నాడు. బీరువాలో పెట్టాను చూడు...' తల్లి లోపలినుండి హెచ్చరించడంతో వులిక్కిపడ్డాడు బాపిరాజు. కొడుకు ప్రసక్తి రాగానే మిగిలిన ఆలోచనలన్నీ ఎక్కడివక్కడే మాయమయ్యాయి.

ప్రభాకరం ఒక్కగానొక్క కొడుకు. అపురూపంగా పెరిగాడు. బాపిరాజుకి పంచప్రాణాలు భార్య పోయాక, గతాన్నీ, భవిష్యత్తునూ ప్రభాకరంలోనే మాసుకుంటున్నాడు. ముద్దుగా పట్నంలో కాలేజీలో చదివిస్తున్నాడు. ఎంత డబ్బు కావలిస్తే అంతా పంపుతున్నాడు.

ఉత్తరం తీసి చదివాడు బాపిరాజు. నిన్నమొన్నటి పసివాడు. వాడికి ఒక్కసారయినా వాణ్ణి చూడందే వుండలేడు తను.

నాన్నా!

నేనిక్కడ ఒక అమ్మాయిని ప్రేమించాను. పెళ్ళి చేసుకోవాలని అనుకుంటున్నాను. మీరు వచ్చి, అమ్మాయి తల్లిదండ్రులతో మాట్లాడితే బాగుంటుంది నా మాట కాదనరనే ధైర్యం, నమ్మకాలతో మీకీ వుత్తరం వ్రాస్తున్నాను మీ రాకకై ఎదురు చూస్తూ వుంటాను.

ప్రభాకరం.

మరో విషయం. అమ్మాయి కులం మన కులంకాదు పైగా పేదింటిపిల్ల. అందుచేత అన్ని విషయాలూ ఆలోచించుకుని మరీ రండి. నేను మాత్రం ఆ అమ్మాయినే పెళ్ళి చేసుకోవడం ఖాయం.

కళ్ళు చీకట్లు కమ్మాయి బాపిరాజుకి. 'ఏమిటిది?... ఏం జరుగుతోంది? వాడిమీద ఎన్ని ఆశలు పెట్టుకున్నాడు తను!!... ఆశలన్నీ అడుగంటిపోవల్సిందేనా? ఎంత పని చేశాడు? విడు పసివాడా? అంతా తన భ్రమ... అసలు వాడికి చిన్నతనంనుండీ తనే స్వాతంత్ర్యం యిచ్చి చెడగొట్టాడు. చెడిపోవడం అంటే కాస్త కూస్తానా? కులం చెడుతుంది. అంతస్తు చెడుతుంది. అదే జరిగితే తను మేడమీది గదిలో తలుపు వేసుకుని పరువుకోసం జీవితాంతం బ్రతికున్న శవంలా కూర్చోవాలి.

'అయ్యగారూ!'

తల పైకెత్తి చూశాడు బాపిరాజు. పోలయ్య 'వెళ్లిపోడానికా' అన్నట్లుగా నిలబడి వున్నాడు.

'పనంతా అయిపోయిందా!' యధాలాపంగా అడిగిన బాపిరాజుకి చటుక్కున వరలక్ష్మి గుర్తుకు వచ్చింది. 'వెధవది, వీణ్ణి చూస్తున్నప్పుడల్లా వీడి పెళ్ళాం గుర్తుకు వస్తోంది. ఏమిటో యిది? రాత్రయింది నలో మల్లెపూలు పెట్టుకుని వీడికోసం ఎదురుచూస్తూ వుంటుందేమో! మరి కాసేపట్లో వీడివొళ్ళు దాని వొళ్ళో...'

'సరే వెళ్ళు. రేపు తొందరగా రా... పనుంది' పోలయ్య ఎదురుగుండా క్షణం పే

పులిబొమ్మ

చికాకనిపించింది బాపిరాజుకి. మెల్లగా బయటికి వెళ్ళిపోయాడు పోలయ్య. మళ్ళీ కొడుకును గురించిన ఆలోచనలు ఈగలా ముసురుకున్నాయి.

'వెధవ ప్రేమా వీడూను! పెద్దవాళ్ళను ఎదిరించేంత ప్రేమా? అమ్మెలాగూపోయింది. బాబు కూడా పోయాడనుకున్నాడా? హన్నా! ఎంత పదిష్టు!! ఊళ్ళో అందరికీ తన కొడుకు గురించి ఎంత గొప్పగా చెప్పుకుంటున్నాడు? అలాంటిదీరోజు వీడిటువంటి పాడుపనిచేస్తే, రేపు...అబ్బే వీల్లేదు. అలా ఎంత మాత్రం జరగడానికి వీల్లేదు. పోనీ, అంత 'ప్రభను' వుంటే డబ్బు పారేస్తే సరిపోను. అసలు అటువంటిదేమీ కుదరకే వీడిలా... మగసిరి బాధ తనకి తెలియందికాదు. అయినా కుర్ర నాగన్నలా...ఏది ఏమైనా ఈ విషయం చాలా తెలివిగా పరిష్కరించాలి. ఎంతయినా ఆలోచించాలి. చలపతిని ఈ విషయం తేల్చేయమంటే!...వాడసలే 'కత్తా? బద్దా?' రకం. ఏదో అన్ని విషయాలూ తెలుసుకోమనాలి. ఆ తరువాత అటునుంచి నరుక్కురావాలి.


'నాయనా రాజూ, భోజనానికి రా. ఆలస్యమైపోతోందిగా. అలా చదువుతూ కూర్చున్నావ్. ఏం రాశాడేమిటి నీ కొడుకు!' తల్లి మళ్ళీ హెచ్చరించడంతో మెల్లగా లేచాడు బాపిరాజు.

భోజనం పూర్తయ్యాక కూడా అవే ఆలోచనలు చుట్టుముట్టడంతో చూరువైపు చూస్తూ, కళ్ళు మూసుకుని ఆ వెంటనే నిద్రలోకి జారుకున్నాడు బాపిరాజు. అసలు ఆ రాత్రి తను ఒకరికి మాటిచ్చాన్నవిషయమే అతడి దృష్టికి రాలేదు.

మునసబుగారి కొత్త కోడలు చేతిలో ఇత్తడి చెంబుతో ఆరాత్రి బాపిరాజు పశువుల కొట్టంలో రెండు గంటలు నిలబడి, విసుగేసి బాపిరాజునూ, బాపిరాజు మొగసిరినీ తిట్టుకుంటూ వెళ్ళిపోయింది. దారిలో తుమ్మముల్లు కూడా గుచ్చుకుంది.

* * *

ఆ మర్నాడు పొద్దుటే రాజవీధిలోంచి పొలంలోకి బయలుదేరిన బాపిరాజు పడమటి వీధి 'మొగ'లో పెడనీళ్ళు చిమ్ముతూ మునసబుగారి కొత్త కోడలు కనిపించింది.


'తళతళలాడే' తెలుపు కోసం
Weight when Packed: 135 gm net
Supreme
det
detergent washing cake
for whiteness that 'Glows'
సుప్రీమ్ డెట్ డెటర్జెంట్ ఉతికె బిళ్ల

పులి బొమ్మ

చూస్తూనే తన పొరపాటు గుర్తుకువచ్చి నాలిక్కరుచుకున్నాడు బాపిరాజు అటునుండే వెళ్ళవలసింది చటుక్కున కోమటి వీధివైపు తిరిగిపోయాడు 'ఏమో! ఆ కోపంలో ఆ పేడనీళ్ళు మొహంమీద చల్లినా చల్లగలదు. అటువంటిదే కూడానూ. కుంటుతోందేవిటీ? ప్రహారీగోడ దూకాలని ప్రయత్నం చెయ్య లేదు కదా!'

పోలయ్య ఎడ్లకు దాణా మేపుతున్నాడు. ఎర్రని లే ఎండలో కండభాగా పట్టిన ఎడ్లు నిండుగా కనిపిస్తున్నాయి. దగ్గరకు వెళ్లి ప్రేమగా దవడలమీద రెండు చరుపులు చరి చాడు బాపిరాజు. తిండిమాని బాపిరాజువైపు మోరలుచాచి నిలువబడ్డాయి ఎడ్లు రెండూ.

'సర్లే, సర్లే. పోలయ్యా నువ్వు మేపు' దూరంగా నిలబడి అన్నాడు బాపిరాజు. పోలయ్య నవ్వుకుంటూ చేతితో దాణా కలప సాగాడు.

'అయ్యగారూ! మీలో ఏవుందోగాని, ఆఖ రికి ఈ నోరులేని పశువుక్కూడా మీరంటే ప్రాణవండి. మీ 'యిది' చూస్తే మీ ఇంట్లో వున్న పులిబొమ్మకుక్కూడా పేణాలొచ్చేత్తా యేమో! నామాటిని దానికో సెందనం బోను చేయించండి' పోలయ్య ప్రతి మాట వెనుకా వుప్పతిన్న విశ్వాసం తొంగి చూస్తూంది.

'అది సరేగాని పోలయ్యా, నువ్వీరోజు పట్నం వెళ్ళాలి' సాలోచనగా అన్నాడు బాపి రాజు. ఆశ్చర్యానందాలతో పోలయ్య కళ్ళు పెద్దవైనాయి.

'ఈరోజా?' అన్నాడు వింతగా. అతడి కళ్ళలో పట్నం, అయ్యగారు ఖర్చుకిచ్చే డబ్బులు, సినిమా బొమ్మా, కాఫీహొటేలు కదలుతున్నాయి.

'అవును. వీలునుబట్టి ఓ నాల్రోజులు అక్కడ వుండాలి.'

'నా లోజులా? ఎందుకు బాబూ' ఆనం దంతో వెర్రి పట్టినట్టుగా వుంది పోలయ్యకు.

'నిన్న బాబు వుత్తరం రాశాడా అప్పటి నుండీ మనసు మనసులో లేదు నే నొక వుత్తరం రాసిస్తానుకానీ అది తీసుకెళ్ళి చల పతిగారికియ్యి. నాల్రోజు లక్కడుండి ఆయ నేం చెబితే అది చెయ్యి. ఈలోగా బాబుకి మాత్రం ఎట్టి పరిస్థితిలోనూ' కనిపించకు. ఆ తరువాత నేనొచ్చి నిన్ను యింటికి పంపు తాను' బాపిరాజు పోలయ్యకు అంతా నుయ్యేలా చెబుతున్నాడు.

దూరంగా చర్ది గిన్ని గంపలో పెట్టుకుని వయ్యారంగా నడుస్తూ వస్తున్నది వరలక్ష్మి బాపిరాజు గుండెలు పట్టు దప్పుతున్నాయి.

'నా లోజులు నే లేకపోతే, యిక్కడ పన్రో బాబు!...' అమాయకంగా అన్నాడు తెలివైన పోలయ్య

'పనిదేవుంది!... ఇంకో మనిషిని పెడ తాను అన్నట్టు రాజయ్యను మధ్యాహ్నం కనపడమని చెప్ప ..వాడు చూసుకుంటాడులె పనంతా...' వరలక్ష్మి ఆకారం దగ్గరవు తుంటే, మాటలు రాక, దగ్గర్లోనే లంక మీద పాదులనూ, వంగకుదుళ్లనూ చూడ్డా నికి వెళ్ళాడు బాపిరాజు.

'ఏవేయ్... పట్నం పోతన్నా... 'హుషా రుగా అంటున్నాడు పోలయ్య.

'మరి...నాకేం తెస్తావ్?' వరలక్ష్మి నవ్వు తోంది. మాటలు వినపడుతున్నాయ్ బాపి రాజుకి.

'నీకేం తేవాలి?...' బహుశః తెల బో యుంటాడు పోలయ్య.

'నైలెక్స్ చీరట్టుకురా...' వరలక్ష్మి మురిపెంపోయింది.

'ఏంటదీ?...' నుదురు చిట్లించాడు పోలయ్య. వాడికామాట అర్థం కానట్టుంది. మళ్ళీ చెప్పింది వరలక్ష్మి. దాని ఖరీదు వినే సరికి చల్దన్నం మింగుడు పడలేదు పోల య్యకీ. వరలక్ష్మి మరీ ముద్దుగా అడిగేసరికి కరిగిపోయాడు. కాదు మరీ!... చదూకున్న పెళ్ళామాయె.

'సర్లే, ఇయ్యాల అయ్యగోర్ని డబ్బు లిమ్మంటా...జీతంలో యిర్గోసుకుంటారు. 'ఎందుమిరపకాయ నల్లగామాడ్చి తెచ్చినా, వువ్వలో అద్దినాకారం నసాళాని కంటేంది పోలయ్యకు.

'అదిగో, నువ్వెళ్ళి నాలుగు వంకాయలు కోసి అయ్యగారి కియ్యి. నేను ముంత కడిగి నాలుగు పుల్లముక్కలుతెస్తా పట్టు గెడుదువు గాని...' వరలక్ష్మి తలూపుతుంటే దూరంగా నూతివైపు వెళ్ళిపోయాడు పోలయ్య

వరలక్ష్మి బాపిరాజు దగ్గరకు వచ్చింది. బాపిరాజు తల పైకెత్తి చూశాడు. వరలక్ష్మి వయసు వెక్కిరిస్తున్నట్లనిపించింది.

'బాబుగారూ...నాలుగొంకాయలు కొయ్య మంటారా?' నమ్రతగా అంది వరలక్ష్మి.

సమాధానంగా 'ఊ...' అన్నాడు బాపిరాజు. వరలక్ష్మి వంకాయలు కోస్తోంది. తూర్పుగాలికి పైట ప్రక్కకు జరిగింది.

'నీ మొగుణ్ణి ఈరోజే పట్నం పంపుతున్నా...' గట్టిగానే అందామనుకున్నా పేలవంగా వచ్చాయి మాటలు. వాలుగా ఓసారి బాపిరాజును చూసి, పైట సరిచేసుకుంది వరలక్ష్మి.

'అక్కేటి తెమ్మంటున్నావ్?...చీరా?...' బాపిరాజు అనుకొన్నట్టుగానే గాలికి మళ్ళీ పైట పక్కకి జరిగింది.

ఆ మాటకి సిగ్గుపడి, ఆ సిగ్గును దాచుకోలేక కిసుక్కున నవ్వింది వరలక్ష్మి.

'డబ్బు నేనిస్తాలే, జీతంలో యిరగ్గోసుకోవడమేగా ...' బాపిరాజు మాటల్ని కృతజ్ఞతతో వింటోంది వరలక్ష్మి.

'ఈ రాత్రికి ...' గొణుగుతున్నట్టుగా అన్నాడు బాపిరాజు. చురుగ్గా కళ్ళెత్తి చూసింది వరలక్ష్మి. దూరంగా పోలయ్య చేతిలో కొన్నిపుల్లలతో వస్తున్నాడు.

'మీరు పట్టొగెడ్తారా, నేనే యింటికి తీసుకెళ్ళనా?' వడిలో వంకాయల్ని చూపుతూ అంది వరలక్ష్మి.

'నువ్వు తీసుకెళ్ళి యిచ్చిరా-' లేచి నిలుచున్నాడు బాపిరాజు. ఓసారి కాంక్ష నిండిన కళ్ళతో ఆమె చూపులతో చూపులు కలిపాడు. వరలక్ష్మి వొళ్ళు తొట్రుపడింది.

పోలయ్యతోచెప్పి యింటికి బయలుదేరాడు బాపిరాజు. చేను గట్టుమీద నడుస్తూ ఆలోచిస్తున్నాడు. 'ఎలాగైనా ఈరోజు రాత్రి వరలక్ష్మిని – ఆమె ఒప్పుకున్నా, ఒప్పుకోక పోయినా సరే, ... ఆమెతో ఆ అనుభవం లేని ఈ జన్మ ... గూడెంలో ఓ ప్రక్కగా వుంది యిల్లు. పగలు బాగ చూసుకుంటే, రాత్రి రావడానికి యిబ్బంది వుండదు. రాజయ్య యిల్లు దగ్గరే ... వాణ్ణి డబ్బులు అడగటానికి వెళ్ళి, అన్నీ చూసుకురావచ్చు...' ఆలోచిస్తూనే గూడెం దగ్గరకు వచ్చాడు బాపిరాజు. అతడి కళ్ళు పోలయ్య గుడిసెను పరీక్ష చేస్తున్నాయి.

'రాజయ్యా! ...' గట్టిగా పిలిచాడు అక్కడ నిలబడే ...

ఒక ఆకారం వూగుతూ ఎదురుగా నిలబడింది. దానివెనుకే మరో నాలుగు ఆకారాలు. బాపిరాజు ఒక్కసారి నిలిక్కిపడ్డాడు. మనుషులుకారు. ఎముకలగూళ్ళు. రాజయ్య



పురి బొమ్మ

పెళ్ళాం కాబోసు, చిరిగిపోయి పేలికలుగా వ్రేలాడుతున్న చీరను వంటికి చుట్టబెట్టుకుంటూ సన్నని చేతులు దగ్గరగా ముడుచుకుని నిలబడింది. ఆమె శరీరంలో ఎక్కడా కండలేదు. చిరిగిపోయిన చీరలోంచి తొడ చాలా భాగం కనిపిస్తూంది.

'భగవంతుడా! ... యవ్వనం యింత వికృతంగాకూడా వుంటుందా? ...' రాజయ్య చెల్లెలూ, తల్లీ, తండ్రీ, కొడుకూ ఆవెనుక. ఎవరికీ ఏమాత్రం కండలేదు. బక్కపేగులూ చాలిచాలని బట్టలూ ...

'బాబూ దయచూపాలి. కూడు లేదు నిన్నా, యియ్యాలా ... ఆడోరోజు పన్లోకెళ్తే వచ్చిన డబ్బులు వడ్డీకి పోతన్నాయి. ఈ దిక్కుమాలిన రోగాలు మమ్మల్నెత్తుకుపోయినా బాగుణ్ను. అడిపేణం సుకంగానైనా వుండేది.' రాజయ్య గురించి చెబుతూంటే, ప్రక్కనున్న ముసల్ది ఓ రాగం తీసింది. వాళ్లను చూశ్శాక గిరుక్కున వెనక్కి తిరిగాడు బాపిరాజు. దారి కనిపించడంలేదు. ఇదేవిటని ఆశ్చర్యంలో కళ్ళు నులుముకుంటే—

కళ్ళలో కన్నీళ్ళు!!...

ఆశ్చర్యపోయాడు బాపిరాజు. 'ఇదేవిటీ?... కన్నీళ్ళా..'

ఆరోజు మధ్యాహ్నం రాజయ్య చేతులు కట్టుకుని ఎదురుగా నిల్చున్నాడు. 'పోలయ్య చెప్పాడు బాబూ... మీరు పిలిపించారుట...'

రాజయ్యకేసి పరీక్షగా చూశాడు బాపిరాజు. మనిషి పూర్తిగా పాడైపోయాడు. పీడు తేరుకునే దెప్పటికి?

'ఏమనుకోకండయ్యా... డబ్బులిచ్చుకోలేకపోయాను... ఈ నాలుగు రోజులూ మీ పని చేసి, వడ్డీ డబ్బులన్నా జమకడతాను. పోలయ్య పూరికెడుతూ అంతా చెప్పాడులెండి...' రాజయ్య అభిమానంతో కుంచించుకుపోతూ అన్నాడు. బాపిరాజు గుండెల్లో నీళ్ళు తిరుగుతున్నాయి. వాటిని కళ్ళల్లోకి రాకుండా గట్టి ప్రయత్నంచేస్తూ అన్నాడు—'మొత్తం యిప్పుడు నీకున్న అప్పు ఎంత?... వడ్డీతో కలుపుకుని...'

'మీదా బాబూ...' లోతుకు పోయినకళ్ళు పైకెత్తి అన్నాడు రాజయ్య.

'అందరిదీ కలిపి...' బాపిరాజు కంఠం కదిలిపోతోంది.

'వడ్డీతో కలిపి వెయ్యి రూపాయిలు బాబూ...' రాజయ్య మాటవింటూనే లోపలికి వెళ్ళి వచ్చాడు బాపిరాజు.

'ఇదిగో. ఈ డబ్బు తీసుకెళ్ళి అప్పులన్నీ తీర్చు.' బాపిరాజు చేయి జాపాడు. ఆ చేతిలో నోట్లకట్ట లున్నాయి.

'ఇందులో మీది కూడావుంది బాబూ...' తెల్లబోయి మాటరాక ఏదో అనేశాడు రాజయ్య.

'రాజయ్యా, నా దగ్గర పనిచేసిన వాడెప్పుడూ సుఖంగా వుండాలి. అప్పులు తీర్చు. బట్టలు కొను. కడుపునిండా తినండి. నాకు నువ్వు యివ్వనక్కర్లేదు.' బాపిరాజు మాటలు వింటూ రాజయ్య కళ్ళవెంట ధారాపాతంగా నీళ్ళు కారిపోయాయి. ఆ కన్నీటితో బాపిరాజు నిలుచున్న నేలను అభిషేకం చేశాడు.

* * *

పున్నమి వెళ్ళి నాలుగు రోజులయింది. పల్లెటూళ్ళో పదిగంటలకే రెండు జాములు నిండినట్లుంది. దూరంగా ముసలి పీటు సాహెబు మర్రిచెట్టు దగ్గర మంటకు చలి కాగుతూ కునుకుతున్నాడు.

బాపిరాజు అటుచూస్తూనే చటుక్కున గూడెం సందులోకి మలుపు తిరిగాడు. చిక్కని చీకటిలో మెల్లిగా అడుగులేస్తూ వెళ్తున్నాడు. పోలయ్య గుడిసె ఆనవాలు చిక్కింది.

సన్నటి చలి ప్రారంభమయింది. అందరూ యిళ్లలో వెచ్చగా నిద్రపోతున్నారు.

భూకంపానికి చెదరని ఇళ్లు

భూకంపాలు తీవ్రంగాసంభవించినప్పటికీ, ప్రజలు చాలా హాయిగా ఇండ్లలో గడపగల అనేక అంతస్తుల భవనాలు త్వరలోనే నిర్మాణం కానున్నాయి. ఈ భవనాలను 'స్ప్రింగ్'లపై నిర్మిస్తారు ప్రస్తుతం ఇలాంటి భవనాన్ని ప్రయోగాత్మకంగా అష్కాబాద్‌లో నిర్మించారు. ఈ విషయం భూకంపాలకు నిలబడగల కట్టడాల గురించి పరిశోధన చేస్తున్న సోవియట్ డిజైనర్ల సమావేశంలో పేర్కొన బడింది. ఉక్కు స్ప్రింగులు భవనం పునాదులకూ, భవనాలకూ మధ్య నెలకొల్ప బడతాయి. ఈ స్ప్రింగులు ఎలాంటిభూప్రకంపనలనైనా తట్టుకొని అనేక దశాబ్దాలపాటు నిలబడతాయి.

'వరలక్ష్మి గుండెల్లో చలి కాచుకోవాలి' వెచ్చబడుతున్న ఆలోచనతో తలుపునెట్టాడు బాపిరాజు. మొదట రానని మొరాయించినా, ఒక్క వూపుకు తలుపు తెరుచుకుంది. తలుపు గడియ నీరసంగా అటూ యిటూ వూగుతూంది.

'ఛీ! ... ఛీ! ...' తలుపు చప్పుడుకు మెలుకువవచ్చి కుక్క కాబోలని కంగారుపడింది వరలక్ష్మి దగ్గరగా చలికిలబడ్డ ఆకారాన్ని చూసి ఉలిక్కిపడి కళ్ళు నులుముకుంది. గట్టిగా అరవబోయి బాపిరాజును గుర్తుపట్టి ఆగిపోయింది.

'మీరా?...' మెల్లిగా ఆశ్చర్యంగా అంది వరలక్ష్మి.

'అవును. నేనే ... ఎప్పటినుండో నీమీద మనసూ ... ఈ రోజు వుండబట్టలేక వచ్చేశాను...' మెల్లిగా అంటూనే చేతులతో వరలక్ష్మి శరీరాన్ని చుట్టేస్తున్నాడు బాపిరాజు. అతడి చేతులను తప్పించుకోవాలని చూస్తూ మెల్లిగా బాధగా అంది వరలక్ష్మి–'అబ్బా...తప్పు...తప్పు...నా కిష్టం లేదు...తప్పయ్యా...వెళ్ళిపొండి...'

వరలక్ష్మి గుండెలు తన గుండెల్ని తాకగానే బాపిరాజు తలలో ఏదో మెరుపు మెరిసినట్లయింది. ఒక్క క్షణం కళ్ళు బైర్లు కమ్మినట్లయింది. 'పోలయ్య వుప్పుతిన్న విశ్వాసం మానవత్వమై తనకూ, వరలక్ష్మికీ మధ్యలో కార్చిచ్చులా రగుల్తోంది. ఆమాటలు వరలక్ష్మి అంటున్నట్లు అనిపించలేదు. పోలయ్య ఏడుస్తూ బతిమాలుతున్నట్లుగా వుంది.' వరలక్ష్మిని వదిలి ఒక్క వుదుటున లేచి నించున్నాడు బాపిరాజు.

'ఏమనుకోకు వరలక్ష్మి ... ఏదో పిచ్చెక్కినట్లయి, యిలా వచ్చాను. ఇంకెప్పుడూ నీ జోలికి రాను. ఏమీ అనుకోకు ... ఏమీ అనుకోకు...'' వేగంగా బైటికి వెళ్ళిపోతున్న బాపిరాజును చూస్తూ తెల్లబోయింది వరలక్ష్మి.

ఆ మరునాడు మెరకచేనులో వేరుశనగను చూడబోయిన బాపిరాజును ఆదరాబాదరా కలుసుకుంది వరలక్ష్మి.

'రాత్రి మీరొచ్చేవేళకు రాజయ్య కూతురు నాకు సాయం పడుకుంది. అందుకే నిన్న మీరొచ్చినా వద్దన్నాను. అసలు ... మీ కమతంలోకి వచ్చినప్పటినుంచే మీ మీద మనసయింది. మా యింటికొద్దు ... ఈ మధ్యాహ్నం గంపెత్తుకుని మీ యింటికే వస్తా... మీ అమ్మగారప్పుడు నిద్దరోతారు కూడా ...' బుగ్గలు సిగ్గుతో సిగ్గుతేరుతుంటే తలవంచుకుని అంది వరలక్ష్మి.

ఆశ్చర్యంగా ఆమెవైపు చూస్తున్న బాపిరాజుకు చటుక్కున పోలయ్య మాటలు జ్ఞాపకం వచ్చాయి– 'పులిబొమ్మకు చందనం బోను చేయించండయ్యా' అంటూ ... ఇప్పుడనిపిస్తోంది ఆ రకం బోను పోలయ్య వరలక్ష్మికి చేయిస్తే బాగుంటుంది.

'ఏదో పొరపాటు జరిగిపోయింది వరలక్ష్మి ... ఇక దాన్ని గురించి, ఆలోచనలు పెట్టుకోకు. నీకూ, నాకూ అలాంటి సంబంధాలు ఇకనుంచీ వుండవు...'

వెళ్ళిపోతున్న బాపిరాజును చూసి అభిమానంతో వరలక్ష్మి ముఖం ఎర్రబడింది.

* * *

శుభలేఖల కట్ట టేబులుమీద పడవేసి, వుస్సురంటూ పడక్కుర్చీలో వాలిపోయాడు బాపిరాజు. చేతితో మంచినీళ్ళు పట్టుకుని వచ్చింది బాపిరాజు తల్లి.

'ఏరా, నీ కొడుకేం చేస్తున్నాడు? బాగున్నాడా? చదువుతున్నాడా?' తల్లి ప్రశ్నకు సమాధానంగా అన్నాడు బాపిరాజు - 'నీ మనవడికి పెళ్ళి నిశ్చయం చేసుకొచ్చానమ్మా. ఇంక పదిరోజులుంది పెళ్ళి' కొడుకు మాటకు తెల్లబోయి ఆవిడ నిలబడిపోతే, కాబోయే కోడలు కంటిముందు కనపడింది బాపిరాజుకి.

తనేం చేశాడు?...ఎలాగైనా పెళ్ళి ఆపాలని వెళ్ళాడు. అవసరమైతే ఆ అమ్మాయి శాస్త్రిని ఈ లోకంనుండి తప్పించివేయాలనుకున్నాడు. తీరా యేమయింది? మర్చిపొమ్మని తనవన్న మాటకు గిరున కళ్ళలో నీళ్ళు తిరిగిదీనంగా తనవైపు చూసిందా అమ్మాయి. గుండెల్లో దిగిందా చూపు. ఆ చూపులో కన్న కొడుకు హృదయం కలిసిపోయి వుంది. ఏడుస్తూనే అంది ఆ అమ్మాయి. 'నేను చచ్చిపోతానండీ'

ఆ మాటలో తన్ను తాను పరీక్షగా చూసుకున్నాడు. తన శరీరం తనకే వికృతంగా కనపడింది. జీవితంలో మొట్టమొదటిసారి తన్ను తాను అసహ్యించుకున్నాడు. ఆ అసహ్యంలో తనేం చేశాడో తనకే తెలియదు.

తీరా. ఆ అమ్మాయి తల్లిదండ్రులతో మాట్లాడి, ప్రభాకరానికి పెళ్ళి కుదుర్చుకు వచ్చాడు.

'కుందనపు బొమ్మ' తన కోడలు.

* * *


రామ కోవెలలో పంతులుగారు పురాణం చెబుతున్నారు. మెల్లగా అక్కడ కూర్చున్నాడు బాపిరాజు,

'మంచీ, చెడూ – రెండు జాతులు మనుషుల్లో మానవత్వం ప్రతి మనిషిలో అంతరీనమై వుంటుంది. మనిషి ఆకారాన్నిబట్టి మనం మంచీ, చెడూ నిర్ణయించలేం. ఉదాహరణకు ఒక పులిబొమ్మ వుందనుకోండి...

బాపిరాజు ఉలిక్కిపడ్డాడు.

పులి స్వభావాన్ని ఎంత ద్వేషిస్తామో, భయపడతామో, ఆ బొమ్మను చూసి అంత ముచ్చట పడతాము. పులి స్వభావం ఆ మనిషి పైపై ఆకారమూ, ప్రవర్తనా...అంతరీనమైన మానవత్వం, మంచితనమే ముచ్చటైన ఆ పులిబొమ్మ !...'

బాపిరాజు నిర్లిప్తంగా ఆయన మాటలు వింటున్నాడు.



ధర్మపథం

జీవులెన్ని విధాలు ?

ప్రాణులలో మంచీ, చెడ్డా రెండూ ఉంటాయి. పశుపక్ష్యాదులలో సాధువులూ, అసాధువులూ ఉంటాయి. చెట్లలో రుచిగల మంచిపళ్లు ఇచ్చేవి ఉంటాయి. విషఫలాలను ఇచ్చేవీ ఉంటాయి. ఈ విధంగానే మానవులలో ఆధ్యాత్మికదృష్టితో చూస్తే నాలుగు రకాలు కనబడుతూ ఉంటారు. వారు—బద్ధజీవులు, ముముక్షువులు, ముక్తజీవులు, నిత్యజీవులు—అనేవారు.

సంసారంలో పడి విషయాసక్తులయి లౌకికాలను తప్ప ఇతర విషయాలను నేటినీ పట్టించుకోకుండా ఉండేవారు బద్ధజీవులు. వీరు సంసార విషయాలచేత బంధించబడి ఉంటారు. వాటినుంచి తప్పించుకోలేరు. భగవంతుడు ఉన్నాడనే సంగతినే వీరు మరిచిపోతారు. పొరపాటున అయినా భగవంతుణ్ణి స్మరించనే స్మరించరు. వీరికి గతీ, మోక్షమూ ఉండనే ఉండవు.

బద్ధజీవులకంటె పై మెట్టున ఉండేవారు ముముక్షజీవులు. ముముక్షువులంటే మోక్షాన్ని కోరేవారని అర్థం. వీరు మోక్షంకోసం ప్రయత్నిస్తూ ఉంటారు. అయితే ప్రయత్నించిన మాత్రాన ఫలితం ఉంటుందని చెప్పలేము. ఇలా ప్రయత్నించిన వారిలో కొందరికి మోక్షం లభిస్తుంది. కొందరికి లభించదు. ముక్తులం కావాలనే కోరికతో పాటు అందుకై గట్టి ప్రయత్నం చెయ్యాలి. గట్టి ప్రయత్నంవల్ల వీరు కృతార్థులు కాగలరు.

ముక్తజీవులు మూడవ తెగవారు. సంసారంలో కామినీ కాంచనాలచే బంధించబడనివారు. సాధువులు ఐహికచింత లేక సదా భగవంతుణ్ణి స్మరించేవారు ముక్తజీవులు.

జీవులకు మోక్షమార్గాన్ని బోధిస్తూ లోకోపకారార్థం ప్రపంచంలో నివసించే నారదాదులు నిత్యజీవులు. వీరు జీవన్ముక్తులు.

ఒక చెరువులో చేపలను పట్టడానికి వల వేస్తే తెలివీ, నేర్పూ ఉన్న చేపలు ఆ వలలో చిక్కకుండా తప్పించుకుంటూనే ఉంటాయి. ఎన్నటికీ వలలో పడవు. నిత్యజీవులు ఈ చేపలవంటివారు. వలలో పడినవాటిలో కొన్ని ఎలాగయినా వలలోంచి తప్పించుకోడానికి ప్రయత్నిస్తూనే ఉంటాయి. ముముక్షువు వీటివంటివారు. వీటిలో చాకచక్యంవల్ల కొన్ని తప్పించుకుంటే తప్పించుకోవచ్చును. కాని ప్రయత్నించినవన్నీ తప్పించుకోలేవు. తప్పించుకోగలిగిన కొద్ది చేపలతో ముక్తజీవుల్ని పోల్చవచ్చును.

వలలో చిక్కుకొని వున్న తక్కిన చేపలు వల త్రాటిని నోట కరచిపట్టుకొనియే ఉంటాయి. "మేము హాయిగానే ఉంటున్నాం. మాకేమీ భయంలేదు" అని అవి అనుకొంటూ ఉంటాయి. బెస్తవాడు వలను లాగినవెంటనే తమ ప్రాణాలు పోతాయని అవి గ్రహించనే లేవు. ఈ చేపలవంటివారే బద్ధజీవులు. మృత్యువు తమకోసం కాచుకొని ఉన్నదనీ, ముక్తిని సంపాదించడానికి యత్నించాలనీ వారికి తోచనే తోచదు.

— బులుసు వేంకట రమణయ్య

అవీ - ఇవీ - అన్నీ

విద్వాన్ విశ్వంగారికి షష్టిపూర్తి సన్మానం

శ్రీ విద్వాన్ విశ్వం షష్టిపూర్తి సందర్భంగా అక్టోబరు 24 న మదరాసులోని హోటల్ తాజ్ కోరమాండల్‌లో జరిగిన సన్మానసభలో విద్వాన్ విశ్వం దంపతులని శాస్త్రోక్తంగా ఆహ్వానించి సన్మానించారు. ఈ సభకి డా. బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు. సన్మాన సంఘం తరపున డా. గోపాలరెడ్డి, ఆం. ప్ర. విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు గార్లు సన్మానితునికి రు. 25,000 చెక్కును బహూకరించారు. అనంతరం అష్టావధానం, లలిత సంగీత కచేరీలు జరిగాయి. సన్మాన పత్రాన్ని సన్మాన సంఘం కన్వీనర్ శ్రీ టి. వి. కె. శాస్త్రి అందించారు. ఈ సందర్భంలో పెద్ద సావనీర్‌ను కూడా రిలీజ్ చేశారు.

విజయవాడలో గ్రాండ్ మిమిక్రీ నైట్

విజయవాడ సౌందర్య కల్చరల్ ఆర్గనైజేషన్ అధ్వర్యాన అక్టోబరు 31 వ తేదీ సాయంత్రం రైల్వే ఇనిస్టిట్యూట్ హాలులో గ్రాండ్ మిమిక్రీ నైట్ జరిగింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 20 మందికి పైగా అగ్రశ్రేణి కళాకారులు రకరకాల మిమిక్రీ ఐటమ్స్ ప్రదర్శించి ప్రేక్షకులకు వీనులవిందు కలిగించారు. అమెరికాలో రెండు సారి విజయవంతముగా పర్యటించి వచ్చిన శ్రీనేరెళ్ల

"జీన్" సృష్టించిన జీనియస్ 'ఖొరానా'



జీవ రసాయనిక శాస్త్రంలో "జీన్"ని సృష్టించిన డా. హరగోవింద ఖొరానా పేరు స్వర్ణాక్షర లిఖితమై వుంటుంది. వంశ పారంపర్యపు లక్షణాలకు మూలమైన "జీవకణ లేశం" 'జీన్'. అమెరికాలోని మెస్సాచుసెట్ యిన్‌స్టిట్యూట్‌లో లోగడ నోబెల్ బహుమతి గ్రహీతలలో ఒకరైన డా. ఖొరానా అతని బృందం పరిశోధనలు చేసి "టెస్ట్ ట్యూబ్"లో "యీస్టు జీవకణ లేశా"న్ని తయారు చేశారు.

జీవకణంలో రూపలక్షణ విశేషాలకు కారణమైన 'క్రోమో సోమ్'లో అంతర్భాగమైన యీ జీవకణలేశాన్ని సృష్టించి దాన్ని "బాక్టీరియల్ సెల్"లో ప్రవేశ పెట్టి అది సజీవమై పనిచేయడాన్ని సాధించిన యీ శాస్త్రవేత్త జన్మతః హైందవుడు. కాని ప్రస్తుతం భారతదేశం పోగొట్టుకున్న అమూల్య రత్నం. అమెరికన్ పౌరుడు.

ఐతే డా. ఖొరానా అతని బృందం కనుగొన్న యీ "జీవకణలేశం" చాలా ప్రాథమికమైనదని శాస్త్రజ్ఞులు అన్నారు. ఒక మానవ జీవకణం తయారు చేయాలంటేనే, 600 కోట్ల మానవ "జీవకణ లేశంలో వుండే "జీవకణ లేశాంకురాల్ని" (న్యూక్లియోటైడ్స్) సమన్వయం చేయాల్సి వుంటుంది. ఇప్పుడు కనుగొన్న 'జీన్'లో 77 జీవకణ లేశాంకురాలే వున్నాయి. అయితేనేం అది జీవకణంలో చేర్చితే బ్రతికింది. "ఇది ప్రారంభ దశ ఐనా సరియైన మార్గంలో వున్నదశ" అంటున్నారు విజ్ఞానులు.

వంశ పారంపర్యపు లక్షణాల వ్యాధులు. పుట్టకురుపు మొదలైన మొండి జబ్బుల విషయంలో యీ పరిశోధనా ఫలితాలు వాడవచ్చునని సైంటిస్టుల ఆశ

డా. ఖొరానా జనవరి 9, 1922 లో "రాయపూర్"లో పుట్టారు. గవర్నమెంట్ స్కాలర్‌షిప్ తో 1943 లో బి యస్‌సి. తర్వాత ఎం. ఎస్‌సి. (1945) పూర్తి చేశాడు. అనక ఇంగ్లాండులో 'రీసెర్చ్' అక్కడే డాక్టరేటు తీసుకున్నాడు. పిదప "జ్యూరిచ్"లో రిసెర్చి చేశారు.


1968 లో ఆయనకు మార్షల్ డబ్ల్యు. నిరేన్‌బెర్గ్, రాబర్టు డబ్ల్యు. హోల్లీలతోపాటు నోబెల్ బహుమతి వచ్చింది. కాని ఆ తర్వాతనైనా [భారతదేశంలో అతనికి తగినన్ని పరిశోధనా వసతులు దొరకలేదు. [అయ్యో!]


అమెరికాలో పౌరసత్వం తీసుకుని అక్కడే వుండిపోయిన యీ భారతీయుడు. స్విట్జర్లాండ్ యువతిని పెళ్ళాడారు. ముగ్గురు సంతానం వారికి — ★★★

వేణుమాధవ్ (ఎం. ఎల్. సి.) గారికి ఘనమైన సన్మానము జరిగినది. శ్రీ పిళ్లా సుబ్బారావు సన్మానపత్రము సమర్పించారు. శ్రీ తుర్లపాటి కుటుంబరావు శ్రీ వేణుమాధవ్‌కు పట్టు శాలువా, మెమెంటో యిచ్చి సత్కరించారు. ఎల్. ఐ. సి. ఛైర్మన్ క్లబ్ మెంబరుగాగా ఎన్నికైన శ్రీ యు. మధుసూధనరావును ఈ సంస్థ వారు సన్మానించారు. శ్రీ ఎస్. వి. ఎల్. నరసింహమూర్తి సన్మాన పత్రము సమర్పించారు. శ్రీ రెంటాల గోపాలకృష్ణ శ్రీ మధుసూధనరావుకు శాలువా, మెమెంటో బహూకరించారు. తొలుత సౌందర్య సంస్థ తరపున శ్రీ వై. రామచంద్రరావు స్వాగతం పలికారు.

శ్రీయుతులు దుర్గా ప్రసాదు, గోపీ చందు రాజశేఖరపాండే, చందూ, డాక్టర్ వివేకానంద మూర్తి, బి. ఎస్. ఎస్. ఆర్. శర్మ, ఎం. నాగేశ్వరరావు, గోపాలకృష్ణ, సత్యనారాయణ, యామిని చంద్రరాయ్ ప్రభృతులు ఆకాశవాణి, రైల్వేలు, జంతువులు, పక్షులు, మెకానికల్ సౌండ్స్, సినిమా తారలు, రాజకీయ నాయకులు మొదలగు వారిని అనుకరించి రకరకాల జోక్సు చెప్పి ప్రేక్షకులను మూడున్నర గంటలసేపు కడుపుబ్బ నవ్వించారు జనంతో హాలు క్రిక్కిరిసి పోయింది. శ్రీ వేణుమాధవ్ గంటన్నర సేపు మిమిక్రీ చేసి విదేశ విశేషాలను వివరించారు. ఉత్తమ మిమిక్రీ అవార్డు శ్రీ సుధాకర్‌కు లభించింది. ★

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna


అతి గాఢంగా పనిచేసే అమృతాంజన్
డెర్మల్ ఆయింట్‌మెంట్ తామర, గజ్జి, దురదలు,
దద్దురులు ఇంకా ఇతర సాధారణ చర్మరోగాలను
అమోఘంగా నివారిస్తుంది,
ఈ రోజే ఒకటి కొనండి!
Amrutanjan Ltd's
dermal Ointment
for
RINGWORM . ECZEMA ETC
అమృతాంజన్
డెర్మల్ ఆయింట్‌మెంట్
అమృతాంజన్ లిమిటెడ్
14/15 లజ్ చర్చ్ రోడ్డు
మద్రాసు 600 004.
మీ చర్మాన్ని
రక్షించుకోండి
SAA/AM/1905 TEL


THE INSTITUTE OF ENGLISH STUDIES
ఆంగ్ల భాషాబోధక సంస్థ,
17, మొదటి మెయిన్‌రోడ్డు, లేక్ ఏరియా,
నుంగంబాకం, మదరాసు-600034
(వళ్లువరుకోటము ప్రక్కన)
ఆంగ్లములో
సంభాషించుటకు
పరిచయము చేసికొనుటకు
తపాలా ద
ప్రారంభమునుండి కాని -
లక్ష్యలక్షణ పరిశోధన పద్ధతి
16 ఏండ్ల వయస్సునకు
పైబడినవారు
ఒకే
సంవత్సరములో
ఇంగ్లీష
నేర్చుకోవచ్చును.
విశ్రాంత
సమయములో
రత్నఖచితమైన
భవనమందు
అంతటనూ దీపములు
వెలగగా,
ధూపపు పొగ క్రమ్ముకొనగా
పాన్పుపై నిద్రించు ఓ లలనా!
బాహ్య ప్రపంచమునందలి చీకటిని తొలగిం
చుచూ ప్రకాశించు తూర్పును దర్శించుటకు
నిదురలెమ్మ.
చల్లని నీటి తటాకమునందలి పద్మములు
వికసించి దినకరునకు స్వాగతము పలుకు
చున్నవి.
ఉద్యానవనములో పక్షిజాతులు కిల
కిలా రావముచేసి ప్రొద్దు పొడిచిం
దని పరవశముతో లోకమునకు
ప్రసారము చేయుచున్నవి.
పావురము గతరాత్రి తన జంటతో జరిపిన ప్రేమ
సల్లాపములను చెట్టుకొమ్మ చివర ఒదిగి, నెమరు
వేసికొనుచున్నది.
గానముచేయు కోయిలలు అంతఃపురములో, ఆ
గానముయొక్క ప్రతిధ్వనికి మైమరచి తలలూచు
పుష్పసమూహములు తోటలో.
ఈ అద్భుత దృశ్యమును కనులార గాంచుటకు
నిదురలెమ్మ ఓ లలనా!
తేటి పువ్వు చుట్టు తిరుగు తుమ్మెదల ఝంకారము
కోడి కూతయొక్క ఓంకారము
గొల్లభామల కవ్వపు కదలికలు, చేతిగాజుల
సవ్వళ్ళు, నీ చెవికి అందలేదా?
అంతరాత్మలోని చీకటి తొలగ (విద్య) జ్ఞాన
దీపపు ప్రకాశమును చూచుటకు,
ఓ లలనా నిదురలెమ్మ.
అంబ పలుకు
జగదంబ పలుకు
అయ్యగారికి
ఒక మంచి
మాట చెప్పు.
అమ్మగారికి
ఒక మంచి
మాట చెప్పు.
మీ నాలుకపై ఒకే సంవత్సరంలో సరస్వతి నాట్య
మాడుతుంది.
ప్రారంభించు క్రొత్త తరగతులగూర్చి
సరిగా వచ్చికాని,
20 పైసల తపాలాబిళ్లతో
లేఖను వ్రాసికాని పూర్తి వివరములను
Get yourself realeased out of the cluto
of the stupid slumber and take delight in
TWILIGHT, the Nature's presentation
representation of the very many aspects
EDUCATION in a colourful panora